RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 40 మంగళవారం 16 - 09 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కవిత కొత్త వ్యూహం!



మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్‌కు ఉపఎన్నిక

రేసులోకి కవిత.. సొంత అభ్యర్థిని నిలబెట్టే యోచన

జాగృతి తరపున విష్ణువర్ధన్ రెడ్డి పోటీ చేసే అవకాశం

విష్ణుతో కవిత భేటీ.. అరగంటకు పైగా మంతనాలు

దసరా వేడుకలకే ఆహ్వానించానన్న విష్ణు.

రాజకీయ భేటీ కాదని వెల్లడి

బతుకమ్మ పండుగనాడు కొత్త పార్టీ ప్రకటనపై ఊహాగానాలు

## రాష్ట్రమంతా జిల్ జిల్ జిగేల్

- సీఎం రేవంత్ సంచలన నిర్ణయం
- వీధిదీపాల నిర్వహణ కోసం పెద్ద కంపెనీల నుంచి వెంటనే టెండర్స్ పిలవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ
- వీధి దీపాలకు సోలార్ పవర్‌ను వినియోగించడంపైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలన్న సీఎం రేవంత్‌రెడ్డి
- టెండర్స్ పిలవండి.. అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు
- ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలి
- రాష్ట్రం లోని అన్ని వీధి దీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానం చేసి, ఏఐ తో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్న సీఎం రేవంత్



రాష్ట్రంలో వీధి దీపాల నిర్వహణ కోసం టెండర్లు పిలవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. వీధి దీపాలకు సోలార్ పవర్ ను వినియోగించడానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలి అని సూచించారు. ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని, రాష్ట్రం లోని అన్ని వీధి దీపాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానం చేసి, ఏఐ తో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడానికి ప్రణాళికలు చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఎంపీడిఓ స్థాయి అధికారి పర్యవేక్షణ చేసేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రమంతా ఎల్ ఈడీ వీధి దీపాలపై పక్కాగా పర్యవేక్షణ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అన్ని - మిగతా 2 లో

## విభేదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలన్న కేటీఆర్

- ఒక ఇంట్లో ఉన్నప్పుడు చిన్నచిన్న గొడవలు సహజం
- బజారున పడి కొట్లాడుకోవద్దు, కలిసికట్టుగా పనిచేయాలి" అని కేటీఆర్ సూచించారు
- జూబ్లీహిల్స్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ వ్యాఖ్యలు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం
- హైదరాబాద్ అనాథ అయిపోయిందంటూ ఆవేదన
- వర్షాలకు ముగ్గురు చనిపోయినా మంత్రులు పట్టించుకోలేదని విమర్శ



"ఒక ఇంట్లో ఉన్నప్పుడు చిన్నచిన్న గొడవలు సహజం. వాటిని సామరస్యంగా పరిష్కరించుకోవాలి కానీ, బజారున పడి కొట్లాడుకోవద్దు. కలిసికట్టుగా పనిచేయాలి" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. జూబ్లీహిల్స్‌లో పార్టీ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ నగరం అనాథగా మారిందని, నగరాన్ని పట్టించుకునే నాథుడే కరవయ్యాడని తీవ్రంగా ధ్వజమెత్తారు.వర్షాలకు నగరంలో ముగ్గురు యువకులు కొట్టుకుపోయి మరణిస్తే వారిని పరామర్శించేందుకు ఒక్క మంత్రి కూడా రాలేదని ఆవేదన వ్యక్తం - మిగతా 2 లో

## నాటో, జీ7 దేశాలకు చైనా వార్నింగ్

- అమెరికా చెప్పినట్లు టారిఫ్ విధిస్తే ప్రతికార చర్యలు తప్పవని హెచ్చరిక!
- భయపెట్టడం, ఒత్తిడి చేయడం వల్ల సమస్యలు పరిష్కారం కావు
- ఉక్రెయిన్ యుద్ధం విషయంలో మా విధానం సుస్పష్టం
- "రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే నెపతంలో చైనాతోపాటు పలు దేశాలపై అదనపు సుంకాలు విధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాటో దేశాలకు పిలుపునిచ్చారు



అమెరికా సూచించినట్లు నాటో, జీ7 దేశాలు తమపై సుంకాలు విధిస్తే ప్రతిచర్యలు తప్పవని చైనా హెచ్చరించింది. రష్యాతో సహా ప్రపంచ దేశాలతో తమకు సాధారణ ఆర్థిక, ఉత్పత్తి సహకార సంబంధాలు ఉన్నాయని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి లిన్ జిన్ తెలిపారు. ఈ సంబంధాలు అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అమెరికా చర్యలు ఏకపక్ష బెదిరింపులు, ఆర్థిక బలప్రదర్శనకు నిదర్శనమన్న ఆయన, అవి అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను దెబ్బతీస్తాయని తెలిపారు."రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే నెపతంలో చైనాతోపాటు పలు దేశాలపై అదనపు సుంకాలు విధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నాటో దేశాలకు పిలుపునిచ్చారు. కేవలం ఏకపక్షంగా మమ్మల్ని వేధించేందుకు, ఆర్థిక బలప్రదర్శన చేసేందుకు అమెరికా ఇలాంటి చర్యలు చేపడుతోంది. అయితే అమెరికా చెప్పినట్లు మా - మిగతా 2 లో

## తిరుమల విచ్చేసిన మారిషస్ ప్రధాని నవీన్ రాంగులాం



సతీసమేతంగా తిరుమల చేరుకున్న మారిషస్ ప్రధాని

శ్రీవారిని దర్శించుకోనున్న ప్రధాని

పద్మావతి అతిథి గృహంలో

టీటీడీ అధికారుల స్వాగతం

ఇటీవల వారణాసిలో ప్రధాని మోదీతో భేటీ

మారిషస్‌కు భారత్ రూ.5,984 కోట్ల ఆర్థిక ప్యాకేజీ

ఏడు కీలక రంగాల్లో ఇరు దేశాల మధ్య ఒప్పందాలు

## యూరియా వాడకంతో క్యాన్సర్ ముప్పు సీఎం చంద్రబాబు హెచ్చరిక



యూరియా అతివాడకంతో క్యాన్సర్ వచ్చే అవకాశాలున్నాయన్న సీఎం చంద్రబాబు

ఏపీలో టాప్-5 వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటిగా ఉందని వెల్లడి

ఇదే పరిస్థితి కొనసాగితే క్యాన్సర్‌లో నంబర్-1 అవుతామని ఆందోళన

వచ్చే ఏడాది నుంచి అవసరమైన మేరకే యూరియా వినియోగం

రైతులకు మైక్రో న్యూట్రియంట్స్‌ను సప్లిమెంట్లుగా ఇవ్వాలని సూచన

యూరియా దుష్ప్రభావాలపై పంజాబ్‌ను కేస్ స్టడీగా తీసుకోవాలన్న సీఎం

వ్యవసాయంలో యూరియాను విచ్చలవిడిగా వాడటం వల్ల ప్రాణాంతక క్యాన్సర్ మహమ్మారి బారిన పడే ప్రమాదం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే క్యాన్సర్ కేసులు - మిగతా 2 లో

# పనితీరు బాగుంటేనే కొనసాగింపు

- కలెక్టర్లకు సీఎం చంద్రబాబు స్ట్రాంగ్ మెసేజ్
- కాగితాలపై కాకుండా క్షేత్రస్థాయిలో వాస్తవాలు గ్రహించాలని కలెక్టర్లకు సీఎం సూచన
- సమర్థంగా పనిచేసే అధికారులకు పూర్తి మద్దతు ఉంటుందని భరోసా
- పనితీరులో విఫలమైతే మాత్రం కఠిన నిర్ణయాలు తప్పవని స్పష్టం చేసిన సీఎం
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ వృద్ధి సాధించడమే లక్ష్యమన్న చంద్రబాబు
- స్వర్ణాంధ్ర విజన్ 2047 పత్రమే అధికారులకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలి
- సూపర్ సిక్స్ పథకాల విజయవంతం, సంక్షేమం-అభివృద్ధిపై సమీక్ష
- అధికారులకు తన సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇస్తూనే, పనితీరు విషయంలో కఠినంగా వ్యవహరిస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు



"కార్యాలయాల్లో కూర్చుని కాగితాలు చూస్తే అంతా సవ్యంగానే కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయి వాస్తవాలు వేరుగా ఉంటాయి. అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి, క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను గ్రహించాలి," అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి - మిగతా 2 లో

## ఈ విజయం బాధ్యత, సేవతో కూడిన ఉపాధ్యాయ వృత్తికి ఆరంభం

- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- మెగా డీఎస్సీ-2025 తుది ఎంపిక జాబితా విడుదల
- ఎక్స్ ఖాతా ద్వారా ప్రకటించిన మంత్రి నారా లోకేశ్
- 150 రోజుల రికార్డు సమయంలో నియామక ప్రక్రియ పూర్తి
- ఇచ్చిన మాట ప్రకారం ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని హామీ
- సీఎం చంద్రబాబు తొలి సంతకంతో నెరవేరిన హామీ
- అధికారిక వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్న ఫలితాలు



ఆంధ్రప్రదేశ్‌లోని ఉపాధ్యాయ అభ్యర్థుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ-2025 తుది ఎంపిక జాబితాను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఈ విషయాన్ని ఆయన తన అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా వెల్లడించారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, రికార్డు స్థాయిలో కేవలం 150 రోజుల్లోనే ఈ నియామక ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశామని ఆయన తెలిపారు. ముఖ్య మంత్రిగా చంద్రబాబు బాధ్యతలు - మిగతా 2 లో

# సంపాదకీయం

## హిందూత్వ సంస్థలపై ఎందుకంత ఆక్రోశం



'క్రైస్తవులకూ తప్పని వేధింపులు' అంటూ ఆగస్టు 15న రాజ్‌దీప్ సర్దేశాయి రాసిన వ్యాసంలో హిందుత్వ సంస్థలపై వ్యతిరేక పైత్యం పరాకాష్ఠకు చేరింది. "నరేంద్ర మోదీ ప్రధాని అయినప్పటి నుంచి భారతీయ ముస్లింల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై 'పలువురు' ఆక్షేపిస్తున్నారు" అని ఆయన చెప్పడంలో పెద్ద తిరకాసే ఉంది. ఈ 'పలువురు' ఎవరు? ఇస్లామిక్ ఉగ్రవాదులను నెత్తిన పెట్టుకొని, లౌకికవాద ముసుగును తగిలించుకొని, హిందువుల సంప్రదాయాలను, హిందుత్వ సంస్థలను అకారణంగా, అసందర్భంగా, అనవసరంగా దెప్పిపొడిచే 'హిందూ వ్యతిరేక హిందువులు' అని చెప్పుకోవచ్చు.వ్యాసంలో 'సంఘ పరివార్ తీవ్రవాదులు' అనే పద ప్రయోగం చేయడం వెనుక రాజ్‌దీప్ సర్దేశాయికి జాతి వ్యతిరేక సంస్థల ప్రోత్సాహం ఉందన్న విషయం అర్థమవుతున్నది. వాస్తవంగా హిందూత్వ సంస్థల కార్యకర్తలు హింసావాదులైతే– ఈ దేశంలో ప్రజాస్వామ్యం నడిచేది కాదు. దేశంలో వరదలు, భూకంపాలు, ప్రకృతి వైపరీత్యాలు, యుద్ధాలు సంభవించినప్పుడు ప్రతిఫలాపేక్ష లేకుండా సేవలు అందించేది ఆర్ఎస్ఎస్ కార్యకర్తలే. వారిని దూషించేవారు మాత్రం దేశ ప్రజలకు అవసరం వచ్చినప్పుడు పారిపోయి, దాక్కుంటారు.బలవంతపు మత మార్పిడి, అమ్మాయిల అక్రమ రవాణా అనే ఆరోపణలతో కేరళకు చెందిన ఇద్దరు 'నన్స్'ను ఛత్తీ?స్‌గఢ్ ప్రభుత్వం అరెస్ట్ చేసిన విషయంలో ఈ దేశంలో క్రైస్తవ రాజకీయాల లాబీ బలంగానే పనిచేసింది. వారికి బెయిల్ ఇప్పించడంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, కేరళ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ ప్రధాన పాత్ర పోషించారు. బీజేపీ ఈ సందర్భంలో పూర్తి సంయమనంతో వ్యవహరించిందని అర్థం చేసుకోవాలి తప్ప, పెడర్థాలు ఎందుకు? ఈ దేశంలో క్రైస్తవ మతమార్పిడి వెనుక క్రైస్తవ దేశాల కుట్రలు, లౌకికవాద ముసుగు వేసుకున్న హిందూ రాజకీయ నాయకుల దౌష్ట్యపు ఆలోచనలు లేవని ఎవరైనా చెప్పగలరా? క్రైస్తవంలోని ఆధ్యాత్మిక ఆలోచనల ప్రేరణతోనే హిందువులు క్రైస్తవంలోకి మారుతున్నారని చెబితే, అది అతిశయోక్తి అవుతుంది. ఇదే వాస్తవమైతే ఇస్లాం మతస్థులు కూడా కన్వర్ట్ కావాలి కదా.భారత రాజ్యాంగం మత స్వేచ్ఛ కల్పించింది కానీ, –ఇతర మతాలపై దుష్ప్రచారం చేసి, ప్రలోభాలతో, మాయ మాటలతో వేరొక మతం వారిని తమ మతంలోకి మార్చుకొని సంఖ్య పెంచుకోవాలనే వెసులుబాటుకు మన రాజ్యాంగంలో చోటు లేదు. అంబేడ్కర్ మరణానికి ముందు అంటే 1956లో బౌద్ధ మతంలోకి మారేటప్పుడు దేశంలో ప్రభావవంతంగా ఉన్న క్రైస్తవాన్నో, ఇస్లామ్‌నో ఎందుకు ఎంచుకోలేదు? ఈ విషయం గురించి మన దేశంలోని స్వయం ప్రకటిత మేధావులు అనేక కట్టుకథలు చెబుతారు. వాస్తవం ఏమిటంటే%–% ఈ రెండు మతాల నిజస్వరూపం ఏమిటో అంబేడ్కర్‌కు బాగా తెలుసు.ముస్లిం మత పెద్దలు నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనకుండా, క్రైస్తవ మత పెద్దలు నిర్వహించే క్రిస్మస్ వేడుకల్లో మోదీ పాల్గొన్నారని చెప్పడం వెనుక వ్యాసకర్త దురుద్దేశం అర్థమైంది. బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ అధ్యక్షులు మోహన్ జీ భగవత్ ఇటీవల ఢిల్లీలో 60మంది ఇమాముల సమావేశంలో పాల్గొన్నారు. రామ మందిరం ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆల్ ఇండియా ఇమామ్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాసీని హిందుత్వ సంస్థలు స్నేహపూర్వకంగా ఆహ్వానించాయి. మోదీ ప్రధానిగా మొదటి టర్మ్‌లో పాకిస్థాన్‌ను సందర్శించి, అప్పటి ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంటికి వెళ్ళి ఆయన తల్లికి పాద నమస్కారాలు చేసి వచ్చారు. సంస్కారవంతులకు మాత్రమే ఈ వాస్తవం బోధపడుతుంది.దేశ జనాభాలో క్రైస్తవులు కేవలం 2.3శాతం మంది మాత్రమే అని చెప్పడం పచ్చి అబద్ధం. ఈ దేశంలో క్రైస్తవులు చర్చిలో ఒక పేరు ప్రభుత్వ లెక్కల్లో మరొక పేరుతో కొనసాగుతారు. ఈ దొంగలెక్కలను పరిగణనలోకి తీసుకుని క్రైస్తవుల జనాభా 1971లో 2.6శాతం ఉంటే నేడు 2.3శాతం ఉందని రాజ్‌దీప్ సర్దేశాయి బుకాయిస్తున్నారు. ఈ దేశంలో ముస్లింలు, క్రైస్తవులు మతపరంగా సంఘటితంగా ఉంటూ, రాజకీయ పార్టీల పైన తమ ప్రభావాలను చూపుతూ, తమ మత వ్యూహాలను చక్కగా అమలు చేస్తున్నారు. కులాల, వర్గాల, ప్రాంతాల, భాషలవారీగా విడిపోయిన హిందువులు అని పిలవబడే మెజారిటీ సమూహమే నేడు శక్తి హీనంగా ఉంది. తమ మతాచారాలను, సంప్రదాయాలను, దేవీ దేవతలను దూషించే వాళ్లను నెత్తిన పెట్టుకోవడం వీరి సహజ నైజంగా మారిపోవడం దురదృష్టకరం!

## ఈ విజయం బాధ్యత, సేవతో కూడిన ఉపాధ్యాయ వృత్తికి ఆరంభం

**మొదటిపేజీ తరువాయి** – స్వీకరించిన వెంటనే మెగా డీఎస్సీ ఫైల్‌పైనే తొలి సంతకం చేసిన విషయాన్ని మంత్రి లోకేశ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ హామీని నిలబెట్టుకుంటూ, పారదర్శకంగా నియామక ప్రక్రియను ముగించినట్లు పేర్కొన్నారు. తుది జాబితా సోమవారం ఉదయం 9:30 గంటల నుంచి అధికారిక వెబ్ సైట్ www.apdsc.apcfss.inలో అభ్యర్థులకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు.ఎంపికైన అభ్యర్థులకు మంత్రి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. "ఈ విజయం బాధ్యత, సేవతో కూడిన ఉపాధ్యాయ వృత్తికి ఆరంభం. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ, విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. కొత్తగా విధుల్లో చేరనున్న ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం చేయాలని సీనియర్ ఉపాధ్యాయులను కోరారు.ఈసారి అవకాశం దక్కించుకోలేని అభ్యర్థులు నిరుత్సాహపడొద్దని లోకేశ్ భరోసా ఇచ్చారు. "ఇచ్చిన హామీ ప్రకారం, ఇకపై ప్రతీ ఏటా డీఎస్సీ నిర్వహించడం జరుగుతుంది. పట్టుదలతో సాధన కొనసాగించండి, అవకాశం తప్పకుండా వస్తుంది" అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ మాట నిలబెట్టుకుంటూ ఇంత త్వరగా నియామక ప్రక్రియ పూర్తి చేయడంపై నిరుద్యోగ యువత హర్షం వ్యక్తం చేస్తోంది.

## యూరియా వాడకంతో క్యాన్సర్ ముప్పు

**మొదటిపేజీ తరువాయి** – ఆందోళనకర స్థాయిలో ఉన్నాయని, యూరియా వాడకాన్ని నియంత్రించకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని ఆయన హెచ్చరించారు.కలెక్టర్ల సదస్సులో వ్యవసాయ రంగంపై జరిగిన సమీక్షలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం క్యాన్సర్ అత్యంత ప్రమాదకరమైన టాప్–5 వ్యాధుల్లో ఒకటిగా ఉందని ఆయన గుర్తుచేశారు. రైతులు అధిక దిగుబడి వస్తుందనే అపోహతో యూరియాను పరిమితికి మించి వాడుతున్నారని, ఈ ధోరణి ఇలాగే కొనసాగితే క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్యలో రాష్ట్రం దేశంలోనే నంబర్–1 స్థానానికి చేరుకునే ప్రమాదం ఉందని అన్నారు.ఈ ప్రమాదాన్ని నివారించేందుకు యూరియా వాడకంపై రైతుల్లో విస్తృత చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. వచ్చే ఏడాది నుంచి పంటలకు ఎంత అవసరమో అంతే పరిమాణంలో యూరియాను వినియోగించేలా చూడాలన్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా సూక్ష్మ పోషకాలను (మైక్రో న్యూట్రియంట్స్) రైతులకు సప్లిమెంట్ల రూపంలో అందించాలని స్పష్టం చేశారు.యూరియా ఎక్కువగా వాడితే అధిక పంట దిగుబడి వస్తుందనుకోవడం కేవలం అపోహ మాత్రమేనని చంద్రబాబు అన్నారు. యూరియా అతివాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలను అర్థం చేసుకోవడానికి పంజాబ్ రాష్ట్రాన్ని ఒక కేస్ స్టడీగా తీసుకోవాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# పనితీరు బాగుంటేనే కొనసాగింపు

**మొదటిపేజీ తరువాయి** – ఒక్కరికీ చేరాలంటే క్షేత్రస్థాయి అనుభవమే కీలకమని ఆయన నొక్కి చెప్పారు. సచివాలయంలోని ఐదో బ్లాకులో సోమవారం ప్రారంభమైన రెండు రోజుల కలెక్టర్ల సదస్సు తొలి రోజు సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా నియమితులైన కలెక్టర్లకు రాష్ట్ర ప్రజలు, మంత్రివర్గం తరఫున శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వ పాలనలో ప్రధాని, ముఖ్యమంత్రి తర్వాత జిల్లా స్థాయిలో కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులని చంద్రబాబు అభివర్ణించారు. "ఒక జిల్లా రూపురేఖలను మార్చే ప్రధాన బాధ్యత కలెక్టర్లదే. ప్రభుత్వం రూపొందించిన విధానాలను క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాల్సింది మీరే. అందుకే సరైన వ్యక్తి సరైన చోట ఉండాలనే లక్ష్యంతోనే సీఎస్, డీజీపీల నుంచి క్షేత్రస్థాయి అధికారుల వరకు నియామకాలు చేపట్టాం. ఎమ్మెల్యేల ఎంపిక, మంత్రివర్గ కూర్పులో ఎలాంటి నిశిత పరిశీలన చేశామో, అదే తరహాలో సమర్థులైన వారిని కలెక్టర్లుగా నియమించాం. మీరంతా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా పనిచేయాలి," అని ఆయన ఆకాంక్షించారు.

**పనితీరే కొలమానం.. విఫలమైతే చర్యలు తప్పవు**

అధికారులకు తన సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇస్తూనే, పనితీరు విషయంలో కఠినంగా వ్యవహరిస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "పనితీరు చక్కగా ఉన్న అధికారులను నేను ఎప్పుడూ మార్చలేదు. గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు రిజర్వ్ బ్యాంక్ వంటి ఉన్నత సంస్థలకు వెళ్లారు. మీకు నా పూర్తి మద్దతు ఉంటుంది. కానీ, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైతే మాత్రం కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడను. ప్రభుత్వం అందించే ప్రతి సేవలోనూ ప్రజల సంతృప్తే మనకు కొలమానం కావాలి. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి," అని ఆయన హెచ్చరించారు. ఈ కలెక్టర్ల సదస్సు రాష్ట్ర పాలనలో ఒక కొత్త ఒరవడిని సృష్టించాలని ఆయన ఆకాంక్షించారు.

**'సూపర్ సిక్స్'తో సంక్షేమంలో నూతన అధ్యాయం**

ఎన్డీఏ కూటమిపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, అధికారులపై ఉందని చంద్రబాబు గుర్తుచేశారు. "సంపద సృష్టించి, ఆదాయం పెంచి, ఆ ఫలాలను సంక్షేమం ద్వారా ప్రజలకు పంచుతామని చెప్పాం. ఆ మాటను ప్రజలు విశ్వసించే మాకు 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అఖండ విజయాన్ని అందించారు. చెప్పినట్టుగానే సూపర్ సిక్స్‌ను విజయవంతంగా అమలు చేస్తున్నాం" అని తెలిపారు. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమమైన పెన్షన్ల పథకం ద్వారా 64 లక్షల మందికి లబ్ధి చేకూరుస్తున్నామని, 'తల్లికి వందనం'తో ప్రతి విద్యార్థికీ ఆర్థిక చేయూత అందిస్తున్నామని వివరించారు. 'స్త్రీశక్తి' పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని విమర్శించిన వారికి దాని విజయమే సమాధానం చెప్పిందన్నారు. ఈ పథకం వల్ల ఆర్టీసీలో ఆక్యుపెన్సీ 90 శాతానికి పెరిగిందని, ఇందుకు కృషి చేసిన ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు. దీపం–2 ద్వారా ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, అన్నదాత సుఖీభవ కింద తొలి విడతగా రూ.7 వేలు అందించామని, అక్టోబర్ 1న ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు అందజేస్తామని ప్రకటించారు.

**డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్**

"డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్ సాధించాలన్నదే మా లక్ష్యం," అని చంద్రబాబు స్పష్టం చేశారు. 2047 నాటికి 15 శాతం వృద్ధి రేటు సాధించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ ఏడాది రాష్ట్ర తలసరి ఆదాయాన్ని రూ.3.47 లక్షలకు, 2029 నాటికి జీఎస్‌డీపీని రూ.29 లక్షల కోట్లకు, తలసరి ఆదాయాన్ని రూ.4.67 లక్షలకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు. కేంద్రం రూపొందించిన 'వికసిత్ భారత్ 2047'కు అనుగుణంగా రాష్ట్రం 'స్వర్ణాంధ్ర విజన్ 2047'ను రూపొందించిందని, ఈ విజన్ డాక్యుమెంటే అధికారులందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలని ఆయన పిలుపునిచ్చారు.

**పాలనాపరమైన కీలక ఆదేశాలు**

గత ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేశారని, వారసత్వ ఆస్తులను సైతం కబ్జా చేసే దుస్థితి తలెత్తిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. భూ వివాదాలకు ఆస్కారం లేకుండా, రిజిస్ట్రేషన్ పత్రాలను ట్యాంపర్ చేయకుండా పటిష్ఠమైన వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. జీఎస్టీ రెండో దశ సంస్కరణల ఫలాలు ప్రజలందరికీ చేరేలా నెల రోజుల పాటు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.జాతీయ, రాష్ట్ర రహదారులపై గుంతలు లేకుండా చూడాలని, లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గించాలని, మానవ వనరుల నైపుణ్యం పెంచాలని ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర, సర్క్యులర్ ఎకానమీ, కాలుష్యరహిత పర్యావరణం, ఐటీ సేవల అభివృద్ధి వంటి అంశాలపై దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నాటో, జీ7 దేశాలకు చైనా వార్నింగ్

**మొదటిపేజీ తరువాయి** – దేశంపై ఎవరైనా టారిఫ్‌లు విధిస్తే, మేము కూడా ప్రతిచర్యలు చేపడతాం." మాడ్రిడ్‌లో సోమవారం నుంచి అమెరికా, చైనా ప్రతినిధుల మధ్య చర్చలు మొదలైన వేళ, లిన్ జిన్ ఈ హెచ్చరికలు చేయడం గమనార్హం. రోజువారీ సాధారణ ప్రెస్ బ్రీఫింగ్‌లో భాగంగా లిన్ జిన్ మాట్లాడారు. ఈ సందర్భంగా "ప్రపంచంలోని చాలా దేశాలలానే చైనాకు కూడా రష్యాతో సాధారణ వ్యాపార సంబంధాలు ఉన్నాయి. ఇవి పూర్తిగా అంతర్జాతీయ చట్టాలకు లోబడి ఉన్నాయి. అమెరికా చర్యలు ఏకపక్ష వేధింపులకు, ఆర్థిక బలప్రదర్శనకు నిదర్శనం. ఇలాంటివి అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలను తీవ్రస్థాయిలో దెబ్బతీస్తాయి. అంతేకాదు ప్రపంచ వాణిజ్య, పారిశ్రామిక పంపిణీ వ్యవస్థపై చాలా ప్రతికూల ప్రభావం పడుతుంది" అని పేర్కొన్నారు.

**ఏక పక్ష ఆంక్షలకు చైనా వ్యతిరేకం**

'భయపెట్టడం, ఒత్తిడి చేయడం లాంటివి సమస్యలను పరిష్కరించలేవు. ఈ విషయం ఎప్పుడో నిరూపితం అయ్యింది. ఇక ఉక్రెయిన్ విషయంలో చైనా విధానం చాలా స్పష్టంగా ఉంది. కేవలం చర్చలు, సంప్రదింపుల ద్వారానే ఆచరణ యోగ్యమైన పరిష్కారం లభిస్తుంది. అంతేకానీ ఏకపక్ష ఆంక్షలు, బెదిరింపులకు చైనా ఎప్పుడూ వ్యతిరేకం. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, అమెరికా, ఐరోపా దేశాలు కూడా రష్యాతో వ్యాపార లావాదేవీలు జరుపుతున్నాయి' అని లిన్ జిన్ తెలిపారు.

**చైనాపై సుంకాలు వేయండి– ట్రంప్ పిలుపు**

ఇక నాటో దేశాలు అన్నీ రష్యా నుంచి చమురు కొనుగోలు ఆపేయాలని ట్రంప్ శనివారం పిలుపునిచ్చారు. అంతేకాదు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న చైనాపై 50–100 శాతం సుంకాలు విధించాలని కోరారు. అమెరికా కూడా ఈ దిశగా ఆలోచిస్తోందని పేర్కొన్నారు. భారీ స్థాయిలో చైనా, భారత్ వంటి దేశాలపై సుంకాలు విధిస్తే, రష్యాకు నిధులు ఆగిపోతాయని, దీని వల్ల ఉక్రెయిన్ యుద్ధం కూడా నిలిచిపోతుందని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు. కానీ కొన్ని నాటో దేశాలు ఇప్పటికీ రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తుండడం తనను దిగ్భ్రాంతికి గురిచేస్తోందని తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో ఓ పోస్ట్ పెట్టారు. రష్యా–ఉక్రెయిన్ యుద్ధాన్ని నిలువరించేందుకు కావాల్సిన నిబద్ధత కొన్ని నాటో దేశాల్లో కొరవడిందని ట్రంప్ అభిప్రాయపడ్డారు.

## తిరుమల విచ్చేసిన మారిషస్ ప్రధాని నవీన్ రాంగులాం

**మొదటిపేజీ తరువాయి** –

భారత పర్యటనలో ఉన్న మారిషస్ ప్రధానమంత్రి నవీన్ రాంగులాం, కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామి వారి దర్శనార్థం సోమవారం సాయంత్రం తిరుమల చేరుకున్నారు. సతీసమేతంగా విచ్చేసిన ఆయనకు పద్మావతి అతిథిగృహం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు.ఈ నెల 9వ తేదీ నుంచి ఆయన భారతదేశంలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. తన పర్యటనలో భాగంగా, సెప్టెంబర్ 11న వారణాసిలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో ఆయన సమావేశమయ్యారు. ఈ భేటీలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టం చేసుకోవడంపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా, మారిషస్‌కు భారత్ రూ. 5,984 కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించింది. దీంతో పాటు తీరప్రాంత భద్రత, వాణిజ్యం, సాంకేతికత సహా ఏడు కీలక రంగాల్లో ఇరు దేశాలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.మంగళవారం ఆయన శ్రీవారిని దర్శించుకోనున్నారు. సెప్టెంబర్ 16తో ఆయన భారత పర్యటన ముగియనుంది. ఈ పర్యటనతో ఇరు దేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింత బలపడటంతో పాటు, ఆర్థిక, భద్రతా రంగాల్లో సహకారానికి కొత్త మార్గాలు ఏర్పడ్డాయని అధికారులు పేర్కొన్నారు.

## విభేదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలన్న కేటీఆర్

**మొదటిపేజీ తరువాయి** – చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసం ముగ్గురు మంత్రులను నియమించిన ప్రభుత్వం, వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. తాము 36 ఫ్లైఓవర్లు నిర్మిస్తే, ప్రస్తుత ప్రభుత్వం కనీసం రోడ్ల మీద గుంతలు కూడా పూడ్చలేని దుస్థితిలో ఉందని విమర్శించారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని, నేరాల రేటు 41 శాతం పెరిగిందని ఆరోపించారు. చందానగర్‌లో పట్టపగలే ఒక నగల దుకాణంలో దోపిడీ జరగడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తాము కొనసాగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు లేవని చెప్పి దాన్ని మూసివేసిందని కేటీఆర్ మండిపడ్డారు.ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటనతో 13 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందన్నారు. మిర్యాలగూడ కాంగ్రెస్ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గన్‌మన్ ఒక లారీ యూరియాను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకున్నాడని, గన్‌మనే ఇలా చేస్తే ఇక ఎమ్మెల్యే ఎంత అవినీతికి పాల్పడి ఉంటారో అర్థం చేసుకోవచ్చని ఆరోపించారు.కేసీఆర్ హయాంలో లక్ష మందికి ఇంటి పట్టాలు ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వేల ఇళ్లను కూలగొట్టిందని, ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని కేటీఆర్ నిలదీశారు. ఉపఎన్నికల తర్వాత ఇప్పుడు తిరుగుతున్న మంత్రులెవరూ కనిపించరని, ప్రజల కష్టాల కోసం పోరాడేది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కవిత కొత్త వ్యూహం



**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తి రేపుతున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్‌కు గురైన మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ ఎన్నికపై పూర్తిస్థాయిలో దృష్టి సారించినట్లు తెలుస్తోంది. తన సత్తా చాటేందుకు ఈ ఉపఎన్నికను వేదికగా మలుచుకోవాలని భావిస్తున్న ఆమె, తెలంగాణ జాగృతి తరపున సొంత అభ్యర్థిని బరిలోకి దించేందుకు సిద్ధమవుతున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్ రెడ్డి సోమవారం కవితతో భేటీ కావడం ఈ ఊహాగానాలకు మరింత బలాన్నిచ్చింది.దాదాపు అరగంటకు పైగా సాగిన ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పోటీ సహా పలు కీలక రాజకీయ అంశాలపై వీరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. జాగృతి నుంచి విష్ణువర్ధన్ రెడ్డిని బరిలోకి దించే విషయం దాదాపు ఖరారైందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే, ఈ భేటీ అనంతరం విష్ణువర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ఇది కేవలం మర్యాదపూర్వక భేటీ మాత్రమేనని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో జరిగే దసరా వేడుకలకు కవితను ఆహ్వానించడానికే తాను కలిశానని, దీనికి రాజకీయాలు ఆపాదించవద్దని ఆయన కోరారు.మరోవైపు, బీఆర్ఎస్ నుంచి బహిష్కరణకు గురైన తర్వాత తనకంటూ ప్రత్యేక రాజకీయ వేదికను ఏర్పాటు చేసుకునే పనిలో కవిత నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ఈ ఏడాది బతుకమ్మ పండుగ సందర్భంగా ఆమె తన కొత్త పార్టీ పేరును ప్రకటించే అవకాశాలు ఉన్నాయని కూడా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే తన రాజకీయ భవిష్యత్తుకు తొలి అడుగుగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికను ఆమె ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్‌కు ఉపఎన్నిక అనివార్యమైంది. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుండటంతో ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నాయి. అధికార కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, అంజన్ కుమార్ యాదవ్ టికెట్ ఆశిస్తుండగా, బీఆర్ఎస్ నుంచి దివంగత మాగంటి గోపీనాథ్ అర్ధాంగి సునీత పోటీ చేయడం దాదాపు ఖాయమైంది. జీహెచ్ఎంసీ ఎన్నికల ముందు సత్తా చాటాలని బీజేపీ సైతం బలమైన అభ్యర్థి కోసం వెతుకుతోంది. ఇప్పుడు కవిత కూడా తన అభ్యర్థిని నిలబెడితే జూబ్లీహిల్స్ పోరు మరింత రసవత్తరంగా మారనుంది.

# రాష్ట్రమంతా జిల్ జిల్ జిగేల్



**మొదటిపేజీ తరువాయి** – గ్రామాల్లో వీధి దీపాల ఏర్పాటు, వాటి నిర్వహణ బాధ్యతలను సర్పంచులకే అప్ప గించాలని చెప్పారు. గ్రామాల్లో అవసరమైనన్ని కొత్త ఎల్ ఈడీ లైట్లను అమర్చటంతో పాటు వాటిని సమర్థంగా నిర్వహించే అధికారం గ్రామ పంచాయతీల పరిధిలోనే ఉండాలని స్పష్టం చేశారు. పంచాయతీ రాజ్, మున్సిపల్, జీహెచ్ఎంసీ విభా గాలకు సంబంధించి ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వీధి దీపాలకు సంబంధించి గ్రామాల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న లైట్లు వెలుగుతున్నాయా లేదా, కొత్తగా ఎన్ని అవసరం ఉన్నాయో పక్కాగా అంచనా వేయాలని, ప్రతి పోల్ లెక్కించేలా సర్వే చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు.రాత్రి పూట ఎల్ ఈడీ లైట్లు పని చేయటంతో పాటు పగటిపూట దుర్వినియోగం కాకుండా పర్యవేక్షణ ఉండాలని, అన్ని గ్రామాల ఎల్ ఈడీ డ్యాష్ బోర్డు మండల స్థాయిలో ఎంపీడీవో పర్యవేక్షణలో ఉండాలని చెప్పారు. జిల్లాలో అడిషనల్ కలెక్టర్ కు ఈ బాధ్యతలు అప్పగించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల పరిధిలో 16.16 లక్షల ఎల్ ఈడీ లైట్లున్నాయని, వరంగల్, నల్గొండ, జనగాం, నారాయణపేట జిల్లాల్లో ఎల్ ఈడీ లైట్ల కాంట్రాక్టు ఏజెన్సీ ఆధ్వర్యంలో ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అన్ని గ్రామాల్లో సర్పంచులకే వీటిని అప్పగిస్తే.. లైట్ల నిర్వహణ, విద్యుత్తు దుర్వినియోగం కాకుండా అడ్డుకట్ట పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అలాగే రాష్ట్రంలో అన్ని ఎల్ ఈడీ లైట్లను హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ తో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న 5.50 లక్షల ఎల్ ఈడీ లైట్లు, అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ సిటీని కూడా కలిపితే మొత్తం 7.50 లక్షల లైట్లు అవసరమవుతాయని మున్సిపల్ శాఖ నివేదించింది. కోర్ అర్బన్ సిటీ పరిధిలో జీహెచ్ఎంసీతో పాటు కొత్తగా చేరిన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామాలన్నింటిని పరిగణనలోకి తీసుకొని ఎల్ ఈడీ లైట్ల అవసరాన్ని అంచనా వేయాలని చెప్పారు. కొత్తగా ఎల్ ఈడీ లైట్ల ఏర్పాటు, నిర్వహణకు టెండర్లు పిలవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎల్ ఈడీ లైట్ల తయారీలో పేరొందిన కంపెనీలను ఆహ్వానించాలని, ఏడేండ్ల పాటు నిర్వహణ బాధ్యతలు కంపెనీలకు అప్పగించాలని, నిర్వహణ పక్కగా ఉండేందుకు వీలుగా టెండర్ నిబంధనలను రూపొందించాలని చెప్పారు. ఎల్ ఈడీ లైట్లతో పాటు కంట్రోల్ బాక్సుల ఏర్పాటు, వాటి పనితీరును నిరంతరం పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా వ్యవస్థ ఉండాలన్నారు. హైదరాబాద్ ఐఐటీ లాంటి సంస్థలతో థర్డ్ పార్టీ ఆడిట్ చేయించాలని సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో వీధి దీపాలకు ప్రతి నెలా రూ. 8 కోట్ల కరెంటు బిల్లు అవుతున్నందున, సోలార్ పవర్ వినియోగించే అంశాన్ని, అందుకు అవసరమైన సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్, మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి, కోర్ అర్బన్ ఏరియా మున్సిపల్ సెక్రటరీ ఇలంబర్తి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో పాటు అనేక ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
మంగళవారం 16 - 09 - 2025

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో బీజేపీ పాత్ర ఉందా

## సిపిఎం మండల కార్యదర్శి కామ్రేడ్ కొరబోయిన కుమార స్వామి...



**నర్సంపేట తెలంగాణ సేన :** తెలంగాన సాయుధ రైతాంగ పోరాట వారోచవాలలో భాగంగా ఈ రోజు నర్సంపేట మండలం ఇటికాలపెల్లి గ్రామంలో సిపిఎం గ్రామ కార్యదర్శి కామ్రేడ్ %ంఎ% అన్వర్ అధ్యక్షతన ప్రధాన రహదారి పై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం నర్సంపేట మండల కార్యదర్శి కామ్రేడ్ కోరబోయిన కుమారస్వామి పాల్గొని మాట్లాడుతు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో ఎలాంటి సంబందం లేని బిజెపి ఆ పోరాటానికి మతం రంగు పులిమి హిందూ ముస్లిం కొట్లటగా చిత్రీకరిస్తూ చరిత్రను వాక్రీకరిస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నదని, తెలంగాణను పాలించింది ముస్లీం రాజు ఐనప్పటికీ గ్రామాల్లో ప్రజలపై దాడులు దౌర్జన్యాలు చేసింది హిందువు లైన దొరలు,భూస్వాములు దేశ్ముక్లేనని, వీరి దాడులకు వ్యతిరేఖంగా భూమికోసం భుక్తికోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వంలో పేద ప్రజలు పోరాడారని అన్నారు. ఎర్రజెండా నాయకత్వంలో 10వేల గ్రామాల్లో 10లక్షల ఎకరాల భూమి పేద ప్రజల అదీనం లోకి వచ్చిందని ఈ పోరాటంలో 4వేల మంది ఎర్రజెండా ముద్దుబిడ్డలు తమ ప్రాణాలను అర్పించారని అన్నారు.ప్రజలను పీడించిన దొరలు భూస్వాములు, జమీందార్లు అంతా బీజేపీ మాతృ సంస్థలైన %తీంం% , హిందూమహాసభ కు చెందిన వారేనని, తెలంగాన సాయుధ రైతాంగ పోరాటానికి మతం రంగు పులిమే బిజెపి కుటిలయత్నాలను ప్రజలు గమనిస్తున్నారు అని అన్నారు . ఈ కార్యక్రమంలో పెండ్యాల సారయ్య, భశిక మొగిలి,%జ%. వనాచారి, గొనే మల్లారెడ్డి బొలకొమురు, దేశిని నగేష్,%ఎ%. చేరాలు, కత్తి స్వామీ, విజయ్ బూబు, జన్ను బాబు, గోనె సాంబయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జడ్చర్ల వ్యవసాయానికి బ్యాంకులు రూ.2148 కోట్ల రుణసాయం

**గత ఏడాది కంటే రూ.472 కోట్లు అధికంగా బ్యాంకుల బడ్జెట్టు**
**ఇందులో పంట రుణాలకు రూ. 1140 కోట్లు**
**వ్యవసాయ అనుబంధిత రంగాలకు రూ.1008 కోట్లు**
**జడ్చర్ల నియోజకవర్గంలో ఈ ఏడాది పెరిగిన పంటల సాగు విస్తీర్ణం**
**తదనుగుణంగా పెరిగిన యూరియా వాడకం**
**గతేడాది ఇచ్చిన యూరియా 9 వేల మెట్రిక్ టన్నులు**
**ఇప్పటికే సరఫరా చేసిన యూరియా 9,134 మెట్రిక్ టన్నులు**
**ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెల్లడి**



**తెలంగాణ సేన న్యూస్ జడ్చర్ల, సెప్టెంబర్ 15:** గత ఏడాది కంటే అధికంగా జడ్చర్ల నియోజకవర్గంలోని రైతులకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2148 కోట్ల రుణాలను బ్యాంకుల ద్వారా ఇవ్వనున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఈ మొత్తం రుణాలలో రూ.1140 కోట్లను పంట రుణాలకు కేటాయించగా, మిగిలిన రూ.1008 కోట్లను వ్యవసాయ సంబంధిత రంగాలకు ఇస్తారని వివరించారు. నియోజకవర్గంలో గత ఏడాది వానాకాలంలో కంటే ఈ ఏడాది ఖరీఫ్ లో పంటల సాగు పెరిగిందని, దాని ప్రకారంగా యూరియా వాడకం కూడా పెరిగిందని చెప్పారు.

వర్షాలు బాగా కురిసి, రైతులు ఎక్కువ విస్తీర్ణంలో పంటలను సాగు చేసిన నేపథ్యంలో రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించకుండా బ్యాంకుల ద్వారా పంట రుణాలను సరళీకృత విధానంలో అందించాలని అధికారులను కోరామని సోమవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో అంటే 2024-25 లో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన రైతులకు రూ. 1290 కోట్లను పంట రుణాలుగా అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నా, వివిధ కారణాలతో ఈ లక్ష్యంలో రూ. 867 కోట్లను మాత్రమే రైతులకు పంపిణీ చేసారని చెప్పారు. అయితే ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో రైతులకు రుణాలను సరళీకృత విధానంలో అందించాలని, పంట రుణాలతో పాటుగా వ్యవసాయ సంబంధిత రంగాలకు, వ్యవసాయ యాంత్రీకరణకు మరింత అధికంగా రుణాలను ఇవ్వాలని కోరామని అన్నారు. గత ఏడాదిలో పంట రుణాలతో పాటుగా వ్యవసాయ అనుబంధ రంగాలకు బ్యాంకులు రూ.1676 కోట్ల రుపాయల బడ్జెట్ ను కేటాయించగా ఈ ఏడాది దానికంటే రూ.472 కోట్లు అధికంగా రూ.2148 కోట్ల బడ్జెట్ ను కేటాయించారని వెల్లడించారు. ఈ మొత్తం బడ్జెట్లో జడ్చర్ల మండలానికి రూ.1024 కోట్లు, మిడ్జిల్ మండలానికి రూ.283 కోట్లు, నవాబుపేట మండలానికి రూ.361 కోట్లు, బాలానగర్ మండలానికి రూ.190 కోట్లు, ఊర్కొండ మండలానికి రూ.186 కోట్లు, రాజాపూర్ మండలానికి రూ.102 కోట్లు చొప్పున బ్యాంకుల బడ్జెట్లో నిధులను కేటాయించడం జరిగిందని అనిరుధ్ రెడ్డి వివరించారు. అలాగే ఈ ఏడాది పంట రుణాల కోసం నియోజకవర్గం మొత్తానికి రూ.1140 కోట్లను కేటాయించగా వీటిలో జడ్చర్ల మండలానికి రూ.482 కోట్లు, మిడ్జిల్ మండలానికి రూ.166 కోట్లు, నవాబుపేట మండలానికి రూ.235 కోట్లు, బాలానగర్ మండలానికి రూ.104 కోట్లు, ఊర్కొండ మండలానికి రూ.108 కోట్లు, రాజాపూర్ మండలానికి రూ.43 కోట్లు చొప్పున ఇవ్వనున్నట్లు విపులీకరించారు.

**పెరిగిన పంటల సాగు..యూరియా వాడకం:**

జడ్చర్ల నియోజక వర్గంలో గత ఖరీఫ్ సీజన్ లో కంటే ఈ ఖరీఫ్ సీజన్లో పంటల సాగు బాగా పెరిగిందని, ముఖ్యంగా వరి, మొక్కజొన్న పంటల సాగు గణణీయంగా పెరిగిందని అనిరుధ్ రెడ్డి తెలిపారు. గత సంవత్సరం వానాకాలంలో 24,773 ఎకరాల విస్తీర్ణం లో మొక్క జొన్న పంట సాగు చేయటం జరిగిందని, అయితే ఈ సంవత్సరం 41,160 ఎకరాలలో మొక్కజొన్న సాగు చేయటం జరిగిందని చెప్పారు. అదే విధంగా గత సంవత్సరం వరి పంట 61,708 ఎకరాల్లో సాగు చేయగా ఈ సంవత్సరం ఇప్పటివరకు 68,069 ఎకరాలలో నాట్లు వేయటం జరిగిందన్నారు. మొక్కజొన్న, వరి పంటల్లో యూరియా వాడకం అధికంగా ఉండటంతో నియోజకవర్గంలో యూరియాకు డిమాండ్ పెరిగిందని, పెరిగిన డిమాండ్ కు అనుగుణంగా యూరియాను సరఫరా చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గత ఏడాది ఖరీఫ్ సీజన్ మొత్తానికి 9 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరిపోయిందని, అయితే ప్రస్తుతం 14 వ తేదీ నాటికే 9,134 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందించగలిగామని వివరించారు. నియోజకవర్గ రైతులకు అవసరమైన యూరియాను పూర్తి స్థాయిలో కేటాయించేలా అధికారులతో సమన్వయం చేసుకొని, జిల్లాకు యూరియా రేక్ వచ్చినప్పుడల్లా జడ్చర్లకు ఎక్కువ యూరియాను తీసుకురావడానికి కృషి చేస్తున్నానని అనిరుధ్ రెడ్డి తెలిపారు.

# విశ్రాంత ఉద్యోగుల ఎన్నికలు



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన.** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉదగ్యోగుల నర్సంపేట శాఖ ఎన్నికలు ఈ రోజు 14.09.2025 ఆదివారం సిటిజెన్స్ క్లబ్ నర్సంపేట యందు జరిగాయి.మూడు సంవత్సరాలు పదవీ లో ఉంటారు. అధ్యక్షులు. గండి లింగయ్య గౌడ్ ,కార్యదర్శి. కోడం ఈశ్వరమూర్తిఆర్థిక కార్యదర్శి. కుచన శ్రీనివాస్ రావు,అసోసియేట్ ప్రెసిడెంట్. మాచర్ల ఐలుమల్లు గౌడ్,ఉపాధ్యక్షులు. రామగోని సుధాకర్ గౌడ్,,వీరగోని సక్కుభాయ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి. మేరుగు లక్ష్మణ్ బాబు,సంయుక్త కార్యదర్శి. కొలిశెట్టి పూర్ణ చందర్ రావు,,ప్రచురణ కార్యదర్శి. సట్ల వీరయ్య గౌడ్, గౌరవ అధ్యక్షులు. కుసుమ భద్రయ్య, ,జిల్లా కౌన్సిలర్స్. నాడెం సాంబయ్య,కందుకూరిరి జనార్దన్ గౌడ్, బోట్ల కేదారి, ఎలక్షన్ అధికారి గటిక మల్లయ్య, పరిశీలకులు కుసుమ భద్రయ్య, సొద సత్యనారాయణ ఉన్నారు.

# మాజీ మంత్రి సత్యవతి ఇది మీ.. స్థాయికి తగిన పనేనా..



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ సేన:** మహనటి సావిత్రి ని మరిపించేలా నిన్న మీరు.. గుంద్రాతిమడుగులో నటించారు. యూరియా ఇవ్వని కేంద్రాన్ని వదిలి.., రైతులకోసం కష్టపడుతున్న రాష్ట్రప్రభుత్వం పై విమర్శలా..? ప్రజలు ప్రతీది గమనిస్తున్నారు..., మళ్ళీ ఒకసారి స్థానిక ఎన్నికల్లో గట్టిగా మీకు బుద్ధిచెబుతారు... మహబూబాబాద్ జిల్లా రైతాంగానికి యూరియా సక్రమంగా అందించడం కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, అన్ని శాఖల అధికారులకు, సిబ్బంది కి దన్యవాదాలు తెలిపిన ప్రభుత్వ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రా%శీ%చంద్రనాయక్ తెలిపారు.

# ఘనంగా జాతీయ ఇంజనీర్స్ దినోత్సవం



**తెలంగాణ సేన:** : జాతీయ సివిల్ ఇంజినీర్ల దినోత్సవం సందర్భంగా గజ్వెల్- ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ సివిల్ ఇంజినీర్ల ఆధ్వర్యంలో మహానీయుడు భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన స్ఫూర్తిదాయక జీవితం మరియు ఇంజినీరింగ్ రంగానికి చేసిన అమూల్య మైన కృషిని స్మరించారు. విశ్వేశ్వరయ్య భారతదేశానికి ఆధునిక ఇంజినీరింగ్‌కు పునాది వేసిన మహానుభావులలో ఒకరని, ఆయన చూపిన మార్గదర్శకత్వం నేటికీ సివిల్ ఇంజినీర్లకు ఆదర్శప్రాయమని ఇంజినీర్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. గజ్వెల్%-%ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ సివిల్ ఇంజినీర్లు సమాజ అభివృద్ధి, మౌలిక వసతుల సదుపాయాల మెరుగుదల, ప్రజల సంక్షేమం కోసం విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో మరింత కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో ఇంజనీర్స్ యూనియన్ ప్రెసిడెంట్ నరేష్ , వైస్ ప్రెసిడెంట్ వినీత్ , సెక్రటరీ శ్రీకాంత్ లింగ ,ఇంజనీర్స్ శ్రీకాంత్ రేపాల, బాలాజీ , రాజశేఖర్ రెడ్డి , సుమంత్,సురేష్,సంజయ్ కుమార్ , విష్ణు , సాయి చరణ్, మురళి, అబ్దుల్ , నివేశ్ ..తదితరులు పాల్గొన్నారు .


# ఓజోన్ పొరను పరిరక్షించుకుందాం!




**కొత్తగూడ తెలంగాణ సేన. :** అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా గ్రీన్ ఆక్సిజన్ మ్యాన్, వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య మీడియా తో మాట్లాడుతూ నేటి ఆధునిక మానవుడు తన స్వార్థ పూరిత, అనాలోచిత నిర్ణయాలతో ప్రకృతిని నాశనం చేయడం వల్ల పర్యావరణ సమ తుల్యత దెబ్బతిని ఓజోన్ లేయర్ పలుచబడి రంధ్రాలు పడే అవకాశం ఉంది. అసలు ఈ ఓజోన్ పొర ఏమిటి అని ఒకసారి చూసినట్లయితే సూర్యునికి, భూమికి మధ్యన ఒక రక్షణ కవచంగా ఉండే ఈ పొరనే ఓజోన్ పొర అంటారు. అది మానవాళికి, సమస్త జీవకోటికి చేసే మేలు ఏమిటంటే సూర్యుని నుండి వచ్చే అతి ప్రమాదకరమైన అతినీల లోహిత కిరణాలను ప్యూరి పై చేసి మేలుకరమైన, ఆరోగ్యాకరమైన కిరణాలను మనకు అందిస్తున్నాయి. మానవాళి ఉపయోగించే మోటార్ వెహికల్స్, ఫ్యాక్టరీస్ నుండి విలువడే విషవాయువులు మరియు ముఖ్యంగా ఏ సీలు, రిఫ్రీజిరేటర్లను విపరీతంగా వాడడం వలన వాటి నుండి విలువడే క్లోరో ఫ్లోరో కార్బన్స్ వలన, పరిశ్రమల నుండి వె లువడే విష వాయువుల వల్ల ఓజోన్ లేయర్ పలుచబడి చిల్లులు పడడం వలన యు వి రేస్ డైరెక్ట్ గా భూమి పై పడి వేడి ఉష్ణ గ్రతలు వేపరీతంగా పెరగడం వల్ల అంటార్కాటికా లోని మంచు ఖండాలు కరిగి సముద్రంలో కలువడం వలన సముద్రమట్టం పెరిగి నేల తగ్గుతుంది, విష వాయువుల వల్ల రోగాలు, జబ్బులు పెరిగి ఆయుష్షు తగ్గిపోతుంది అలాగే మానవాళికి స్కిన్ కాన్సర్, కంటి చూపు మందగించడం, ఆక్సిజన్ తగ్గడం వలన శ్వాసకోశ వ్యాధులు, వర్షాలు తగ్గిపోవడం వల్ల పంట పొలాలు ఎండిపోవడం, అడవులు అంతరించి పోవడం వలన భూమి అగ్ని గోళంగా మారడం లాంటి సమష్యాలు ఏర్పడుతాయి కావున ప్రతి ఒక్కరు పర్యావరణ సమ తుల్యత కొరకు పాటుపడి సమస్త జీవరాశికి రక్షణ కవచంగా ఉన్న ఓజోన్ పొరను కాపాడుకోవాల్సిన భాద్యత అందరి పైన ఉంది అని అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా గ్రీన్ ఆక్సిజన్ మ్యాన్, వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య తెలియ జేశారు.

# చెల్పూర్ లో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

## జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి .



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధీ కరీంనగర్ జిల్లా**, హుజురాబాద్ మండలం, చెల్పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.దాదాపు 250 మందికి పైగా ప్రజలు ఈ శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరానికి హైదరాబాద్‌లోని శంకర ఐ హాస్పిటల్ వైద్య నిపుణులు సహకారం అందించారు.ఈ సందర్భంగా, జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమతి గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి మాట్లాడుతూ, మానవ శరీరంలో కళు అత్యంత విలువైన భాగాలని, వాటి విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చూపు మందగిస్తే ఇతరులపై ఆధారపడాల్సి వస్తుందని, అలాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు కంటి సమస్యలు వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించి, తగిన చికిత్స తీసుకోవాలని ఆమె ప్రజలకు హితవు పలికారు.ఈ శిబిరంలో కంటి శుక్లాలు (%ఘ్ఝతీఝ్ఛం%) ఉన్నవారిని గుర్తించి, వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు హైదరాబాద్ శంకర ఐ హాస్పిటల్‌కు తరలిస్తామని ఆమె తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. గతంలో తమ ఫౌండేషన్ ద్వారా ఆపరేషన్ చేయించుకున్న వారు ఇప్పుడు సంతోషంగా ఉన్నారని, వారు చెల్పూర్ గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారని శ్రీమతి సరిత వివరించారు.కంటి సమస్యలు ఉన్నవారికి వైద్యులు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.కంటి పరీక్షలు చేయించుకున్న ప్రజలు జయన్న ఫౌండేషన్ మరియు శంకర ఐ హాస్పిటల్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం పట్ల గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని జయన్న ఫౌండేషన్ ప్రకటించింది.


# ఎఐకేపీ సీసీ భోజన్న ఘన సన్మానం



**తానూర్,సెప్టెంబర్ 15: తెలంగాణ సేన న్యూస్ :** బదిలీపై వెళ్తున్న ఐకేపీ కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ భోజన్న కు తానూర్ మండలంలోని కోలూర్ గ్రామంలో వీవోఏ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు ,కోలూర్ క్లస్టర్ లో సీసీ గా సేవలందించి బదిలి పై వేలుతున్న భోజన్న కు, అలాగే కోలూర్ క్లస్టర్ కొత్త సీసీ గా బాధ్యతలు చేపట్టిన సరస్వతి ను ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు, వీవోఏలు ఇద్దరు సీసీ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు, సంఘం బలోపేతానికి భోజన చేసిన సెలవలను కోనియాడారు,ఈ కార్యక్రమంలో గ్రామ వివోఏ సంఘం అధ్యక్షురాలు బి. శోభా బాయి, ఉపాధ్యక్షురాలు బి.శేషా బాయి, వివోఏ లు కే. ముత్యం ,గణేష్, సుభాష్, జ్ఞానేశ్వర్, భాగ్యశ్రీ , మిరాతాయి, మహిళా సంఘాల సభ్యులు, పాల్గొన్నారు.

# కలెక్టరేట్ కార్యాలయంలో ఆత్మహత్యాయత్నం....


## - పురుగుల మందు తాగిన వృద్ధుడు



**రాజన్న సిరిసిల్ల,సెప్టెంబర్ 15 (తెలంగాణ సేన) :** కన్న కొడుకు,కోడలు పోషించడం లేదని మనస్తాపానికి గురైన ఓ వృద్ధుడు ఆత్మహత్యాయత్నం చేశాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా,రుద్రంగి మండలానికి చెందిన అజ్మీరా విఠల్ అనే వ్యక్తి సిరిసిల్ల కలెక్టరేట్ కార్యాలయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో విఠల్ తన భార్య వీరవ్వతో కలిసి కలెక్టరేట్‌కు వచ్చాడు. తన కుమారుడు నరేష్ నాయక్, కోడలు తమను సరిగా పోషించడం లేదని, ఉన్న భూమిని కూడా వారే సాగు చేసుకుంటూ తమకు అన్నం పెట్టడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు.స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ క్రమంలోనే, మనస్తాపానికి గురైన విఠల్ అక్కడే పురుగుల మందు తాగాడు. వెంటనే అప్రమత్తమైన అధికారులు అతడిని చికిత్స నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం విఠల్ అక్కడ చికిత్స పొందుతున్నాడు.


# తహసిల్దార్ కు పింఛన్ దారుల వినతి





**ముధోల్,15సెప్టెంబర్(తెలంగాణ సేన న్యూస్) :** ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి పింఛన్లు పెంచుతామని ఇచ్చిన హామిని నెరవేర్చడం లేదని నిర్మల్ జిల్లా ఎమ్ఎస్ ఎఫ్ అధికార ప్రతినిధి జి. మహేశ్వర్ డిమాండ్ చేశారు. సోమవారం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేసి తహసిల్దార్ శ్రీలత కు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు 2 సంవత్సరాలు కావస్తుం దన్నారు. చాలా రోజులుగా అర్హులైన పింఛన్ దారులకు కొత్త పింఛన్ లను పెట్టుకుని వెసులుబాటు ను కల్పించాలన్నారు. వికలాంగులకు రూ.6వేలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ.4వేల చొప్పున వెంటనే పింఛన్ లను పెంచాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జంబుల సాయి ప్రసాద్, తుకారం, వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పింఛన్ హక్కుల పోరాట సమితి సభ్యులు, వితంతువులు,వృద్ధులు ఒంటరి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి యోగ పోటీల్లో రబింద్ర విద్యార్థుల ప్రతిభ





**ముధోల్,15సెప్టెంబర్(తెలంగాణ సేన న్యూస్) :** జిల్లాస్థాయి యోగ పోటీల్లో రబింద్ర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ తెలిపారు. ఇటీవలే తానూర్ మండల కేంద్రంలో జిల్లాస్థాయి యోగ పోటీలను నిర్వహించారు. దీంతో అండర్ 14-16 బాలికల విభాగంలో కే వాత్సల్య, మధుప్రియ, ఎస్.యోగేశ్వరిలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిలో, బాలుర విభాగంలో జే.మహేష్ మొదటి స్థానంలో నిలిచాడు.అండర్ 12-14 బాలుర విభాగంలో కె.మద్నేష్ మొదటి స్థానం, బాలికల విభాగంలో శ్రేయ నాల్గో స్థానంలో నిలిచాడు. అండర్ టెన్ 10- 12 విభాగంలో పవన్, ఆమానియా ఐదో స్థానంలో సాధించారు. ఈ సందర్భంగా యోగ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, డైరెక్టర్, చైర్మన్ భీమ్ రావు దేశాయ్, పోతన్న యాదవ్ , ఉపాధ్యాయులు అభినందించారు.

# కోలూర్ లో భారీ వర్షానికి కూలిన ఇంటి గోడ

## -తప్పిన పెను ప్రమాదం



**తానూర్,సెప్టెంబర్ 15(తెలంగాణ సేన న్యూస్):** నిన్న రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి నిర్మల్ జిల్లా, తానూర్ మండలం, కోలూర్ గ్రామంలో ఒక ఇంటి గోడ ఒక్కసారిగా కూలిపోయింది, అయితే, అదృష్టవశాత్తు ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది,గ్రామానికి చెందిన పవార్ లక్ష్మణ్ ఇంటి గోడ వర్షం ధాటికి బలహీనపడి, ఆదివారం రాత్రి ఒక్కసారిగా కూలిపోయినట్లు స్థానికులు తెలిపారు, లక్ష్మణ్ కుటుంబం ఆ సమయంలో ఇంట్లో లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పిందని, లేకపోతే పెను ప్రమాదం సంభవించేదని పేర్కొన్నారు, ఈ ఘటనతో లక్ష్మణ్ కుటుంబం నిరాశ్రయులయ్యారు, వారికి ప్రభుత్వం తక్షణమే అండగా నిలిచి సహాయం చేయాలని గ్రామస్తులు మరియు బాధిత కుటుంబ సభ్యులు కోరారు..

# అంగన్వాడీలకు పోషణ్ భీ..పడాయిబీ కార్యక్రమం




**ముధోల్,15సెప్టెంబర్(తెలంగాణ సేన న్యూస్) :** నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో బాసర, లోకేశ్వరం, ముధోల్, తానుర్ అంగన్వాడీ కార్యకర్తలకు సోమవారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో సీడిపివో సరోజిని పోషణ్ భీ..పడాయిబీ పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు, చిన్నారులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలని అన్నారు.పోషణ్ భీ పడాయ్ భీ అనేది పిల్లలకు సమగ్రమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు.3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల పిల్లలకు విద్యను అందించాలన్నారు. పోషకాహారాన్ని ప్రోత్సహించడమే పోషణ్ అభియాన్ లక్ష్యమని తెలియజేశారు. ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బాసర, లోకేశ్వరం, ముధోల్, తానుర్ అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మిడ్జిల్ మాజీ సర్పంచ్ సాయిబాబా ఘనంగా వర్ధంతి



**తెలంగాణ సేన న్యూస్ మిడ్జిల్ :** మిడ్జిల్ గ్రామ మాజీ సర్పంచ్ సాయిబాబా 17 వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అఖిలపక్ష నేతృత్వంలో మిడ్జిల్ బస్టాండు ఆవరణంలో సాయిబాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు ఆయన అభిమానులు కుటుంబీకులు పాల్గొన్నారు

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY


మంగళవారం 16 - 09 - 2025

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంగరంగవైభవంగా ఏర్పాట్లు : టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



ఈనెల 24 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు అంగరంగవైభవంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు తెలిపారు. తిరుమల : వరకు నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు) అంగరంగవైభవంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడుతెలిపారు.టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి ఆదివారం సాయంత్రం శ్రీవారి ఆలయ మాడ వీధుల్లో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను వారు తనిఖీ చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా, ప్రతి భక్తుడు వాహన సేవలను తిలకించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విద్యుత్ అలంకరణపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.తిరుమలలో 35 ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసి వాహన సేవలను తిలకించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ, సిఈ సత్య నారాయణ, ఈఈ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఈవోలు లోకనాథం, రాజేంద్ర కుమార్, సోమన్నారాయణ , అధికారులు పాల్గొన్నారు.

## తిరుమలలో వీరిపై నిషేధాజ్ఞలు తిరుపతికి పంపిన అధికారులు



కలియుగ ప్రత్యక్షదైవం కొలువుదీరిన వేంకటేశ్వరస్వామి దివ్యక్షేత్రం తిరుమలలో పలువురికి టీటీడీ ఆంక్షలు విధించింది. తిరుమల : కలియుగ ప్రత్యక్షదైవం కొలువుదీరిన వేంకటేశ్వరస్వామి దివ్యక్షేత్రం తిరుమలలపలువురికి టీటీడీ ఆంక్షలు ( విధించింది. ముఖ్యంగా యాచకులు, అనధికారిక వ్యాపారులను కొండపై నుంచి తరలించేందుకు ఏర్పాట్లు చేసింది.శ్రీవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భద్రతను దృష్టిలో ఉంచుకుని యాచకులు, అనధికార వ్యాపారులను తిరుమల నుంచి తరలిచేందుకు టీటీడీ ముఖ్య నిఘా భద్రతాధికారి మురళీకృష్ణ , తిరుపతి ఎస్పీ శ్రీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, టీటీడీ విజిలెన్స్, హెల్త్ , శానిటేషన్ , తిరుమల పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.కళ్యాణకట్ట, ఎస్వీ షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతాల్లో ఉన్న 82 మంది యాచకులు, అనధికార వ్యాపారులను గుర్తించి కొండ కింద తిరుపతికి పంపించారు. అనుమానితుల వేలిముద్రలు కూడా పరిశీలించారు. స్థానిక హెూటళ్లు, టీ దుకాణాలు, చిల్లర దుకాణాల యజమానులు, తిరుమలలో పని ముగించిన తర్వాత, తమ వద్ద పనిచేసే వారికి తగిన వసతిని తిరుపతిలో కల్పించాలని పోలీసులు సూచించారు. గత నెలలో కూడా ఇలాంటి డ్రైవ్‌లో 75 మందిని తరలించగా, ఇకపై కూడా నిరంతరం ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు

## మాజీ మంత్రికీ తప్పని యూరియా కష్టాలు



యూరియా కష్టాలు సామాన్య రైతులకే కాదు మాజీ మంత్రి సత్యవతిరాథోడ్‌కూ తప్పలేదు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని స్వగ్రామమైన పెద్దతండాలో సత్యవతిరాథోడ్‌కు ఐదున్నర ఎకరాల భూమి ఉండగా వివిధ పంటలు సాగు చేయిస్తున్నారు. మాజీ మంత్రి సత్యవతిరాథోడ్‌కూ యూరియా కష్టాలు తప్పలేదు. తనకున్న ఐదున్నర ఎకరాల పొలానికి అవసరమైన యూరియా కోసం సత్యవతి ఆదివారం గుండ్రాతిమడుగు సొసైటీ వద్ద మహిళా రైతులతో కలిసి లైన్‌లో నిలబడ్డారు. గంటపాటు వేచిఉన్న తర్వాత అధికారులు ఒక బస్తాకు కూపన్ ఇచ్చారు.యూరియా కష్టాలు సామాన్య రైతులకే కాదు మాజీ మంత్రి సత్యవతిరాథోడ్‌కూ తప్పలేదు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని స్వగ్రామమైన పెద్దతండాలో సత్యవతిరాథోడ్‌కు ఐదున్నర ఎకరాల భూమి ఉండగా వివిధ పంటలు సాగు చేయిస్తున్నారు. నెలరోజులుగా యూరియా దొరకకపోవడంతో ఆదివారం మాజీ మంత్రి గుండ్రాతిమడుగు సొసైటీ వద్దకు వచ్చి కూపన్ కోసం మహిళా రైతులతో కలిసి లైన్‌లో నిలబడ్డారు. గంటపాటు వేచిఉన్న తర్వాత అధికారులు ఒక యూరియా బస్తాకు కూపన్ ఇచ్చారు. తర్వాత మరో లైన్ నిలబడి యూరియా బస్తాను తీసుకున్నారు. ఒక్క బస్తా కోసం రైతు పడే కష్టాన్ని స్వయంగా సత్యవతిరాథోడ్ అనుభవించారు.చేతగాని ప్రభుత్వం వల్లే రైతులకు కష్టాలు: మాజీ మంత్రి సత్యవతిరాథోడ్అమలు గాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనంవల్లనే రైతులు కష్టాలు పడుతున్నారని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ధ్వజమెత్తారు. గుండ్రాతిమడుగు సొసైటీ ఎదుట ఆమె మీడియాతో మాట్లాడుతూ.. నెలరోజులుగా రైతులు నాట్లు, పనులను వదిలి క్యూలో నిలబడుతున్నారని పేర్కొన్నారు. పది ఎకరాలు ఉన్న రైతు ఒక్క బస్తా యూరియా ఏం చేసుకుంటారో ప్రజాప్రతినిధులు చెప్పాలని నిలదీశారు. రైతు కష్టాలు చూస్తే రాష్ట్ర ప్రభుత్వానికి దున్నపోతు మీద వాన కురిసినట్టుగా ఉన్నదని ఎద్దేవా చేశారు. రైతు కష్టాలు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కేంద్రానిదే తప్పు అంటూ తప్పించుకుంటున్నదని విమర్శించారు. రాష్ట్రంలోని యూరియా కర్మాగారాన్ని బాగుచేయించాలనే సోయి ప్రభుత్వానికి లేకపోయిందని మండిపడ్డారు. రాష్ట్రం నుంచి 16 మందిని పార్లమెంట్‌కు పంపిస్తే ఒక్క రోజు కూడా రైతుల గురించి మాట్లాడిన పాపానపోలేదని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా రైతుల డిమాండ్ మేరకు యూరియాను దిగుమతి చేసుకోవాలని సూచించారు. రైతుల ఉసురు తగిలిన ఏ ప్రభుత్వం మనుగడలేదని గుర్తుచేశారు

# జబర్దస్త్‌లో డ్యాన్స్ వేసి రోజా చేసిందేంటి? పవన్ కల్యాణ్‌ను విమర్శించే అర్హత ఆమెకు లేదు



కందుల దుర్గేశ్ కీలక వ్యాఖ్యలు ఙబతీస్త్రవంస్త్ర% ఎ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను విమర్శించే అర్హత మాజీ మంత్రి రోజాకు లేదని ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ విమర్శించారు. పర్యాటక మంత్రిగా రోజా గతంలో రాష్ట్రానికి చేసిందేమీ లేదని అన్నారు. పవన్ కల్యాణ్ నటుడిగా గతంలో విమానాల్లో తిరిగారని, ఇప్పుడు డిప్యూటీ సీఎంగా విమానాల్లో తిరిగితే తప్పేంటనిఆయనప్రశ్నించారు. జబర్దస్త్‌లో డ్యాన్స్ వేసి రోజా చేసిందేంటి? పవన్ కల్యాణ్‌ను విమర్శించేఅర్హత ఆమెకు లేదు.. కందుల దుర్గేశ్ కీలక వ్యాఖ్యలుడిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను విమర్శించే అర్హత మాజీ మంత్రి రోజాకు లేదని ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ విమర్శించారు. పర్యాటక మంత్రిగా రోజా గతంలో రాష్ట్రానికి చేసిందేమీ లేదని అన్నారు. పవన్ కల్యాణ్ నటుడిగ గతంలో విమానాల్లో తిరిగారని, ఇప్పుడు డిప్యూటీ సీఎంగా విమానాల్లో తిరిగితే తప్పేంటనిఆయన ప్రశ్ని ంచారు. జబర్దస్త్‌లో డ్యాన్స్ వేసి రోజా చేసిందేమిటి అని కందుల దుర్గేశ్ ఎద్దేవా చేశారు. పవన్ కల్యాణ్ సినిమాల్లో నటిస్తే తప్పేంటని ప్రశ్నించారు. డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్ 90 శాతం ప్రజలకు సేవ చేస్తుంటే, కేవలం 10 శాతం మాత్రమే సినిమాలకు కేటాయిస్తున్నారని పేర్కొన్నారు. పవన్ కల్యాణ్‌కు మీలా కబ్జాలు, దొంగ వ్యాపారాలు ఉన్నాయా అని నిలదీశారు. పవన్ కల్యాణ్‌కు సినిమాలు మాత్రమే ఉన్నాయని వెల్లడించారు.రాష్ట్రంలో మెడికల్ కాలేజీలపై వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తుందని కందుల దుర్గేశ్ మండిపడ్డారు. పీపీపీ పద్ధతిలో చేపట్టిన కాలేజీల నిర్మాణం నిర్ణీత సమయంలోగా పూర్తవుతుందని తెలిపారు. ప్రైవేటు వ్యక్తులపై పూర్తి అజమాయిషీ చేసేహక్కు రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని పేర్కొన్నారు. పీపీపీ మోడ్‌ను ప్రతిపక్ష నేతలు అర్థం చేసుకోవాలని సూచించారు. వైసీపీహయాంలో మొదలుపెట్టిన ఏ భవనం కూడా పూర్తి చేయలేదని ఆరోపించారు. ఇక రాష్ట్రంలో 10,644 కోట్ల రూపాయలతో 15 నెలల్లో పర్యాటక రంగానికి పెట్టుబడులు సాధించామని కందుల దుర్గేశ్ తెలిపారు. వీటి ద్వారా 8080 మందికి వీటి ద్వారా ఉపాధి లభించిందని పేర్కొన్నారు. రూ.698 కోట్లతో ఇప్పటికే 88 ప్రాజెక్టులను ప్రారంభించామని చెప్పారు. వీటి ద్వారా 3554 మందికి ఉపాధి లభించిందని అన్నారు. దేశంలో పర్యాటక అభివృద్ధిలో పది రాష్ట్రాలుగా ఒకటిగా ఏపీ తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఐదేళ్లలో 25 వేల కోట్లు పర్యాటక పెట్టుబడులు ఆకర్షించాలని చూస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో టూరిస్టుల కోసం హెూటల్స్‌ను పెంచాలని నిర్ణయించామని చెప్పారు

# ధాన్యం కొనుగోళ్లలో కోత!.. ఎఫ్‌సీఐ వానకాలం టార్గెట్ 52 లక్షల టన్నులే!

**ఈ మేరకు సివిల్ సప్లయ్ అధికారులకు సమాచారం**

**అంతకు మించితే.. ఆ తర్వాత ఆలోచిద్దామని జవాబు**

**సుమారు 150 లక్షల టన్నుల దిగుబడి వచ్చే అవకాశం**

**మిగిలిన కోటి టన్నుల పరిస్థితేమిటనేది ప్రశ్నార్థకం**

**500 బోనస్ ఎగ్గొట్టేందుకే కొనుగోళ్లలో కోతలా?**



వానకాలం ధాన్యం కొనుగోళ్లలో కోతలు తప్పవా? రైతులు పండించిన మొత్తం ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయదా? అంటే ఔను అనే అంటున్నాయి సివిల్‌సప్లయ్ వర్గాలు. ఈ వానకాలం ధాన్యం కొనుగోళ్లలో భారీ కోత పెడుతున్నట్టు తెలిసింది. వానకాలం ధాన్యం కొనుగోళ్లలో కోతలు తప్పవా? రైతులు పండించిన మొత్తం ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేయదా? అంటే ఔను అనే అంటున్నాయి సివిల్‌సప్లయ్ వర్గాలు. ఈ వానకాలం ధాన్యం కొనుగోళ్లలో భారీ కోత పెడుతున్నట్టు తెలిసింది. కేంద్ర ప్రభుత్వం 52 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకు మాత్రమే అంగీకరించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర సివిల్ సప్లయ్ అధికారులకు సమాచారం ఇచ్చినట్టు తెలిసింది. వానకాలం ధాన్యం కొనుగోళ్లపై ఇటీవల ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ) రాష్ట్ర సివిల్ సప్లయ్ అధికారులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా కేంద్రం తరఫున కొనుగోలు చేసే ధాన్యం వివరాలను రాష్ట్ర అధికారులకు తెలియజేసినట్టు సమాచారం. ఒకవేళ ఈ సీజన్‌లో 52 లక్షల టన్నులు మాత్రమే కొనుగోలు చేయాలనే నిర్ణయం ఫైనల్ అయితేరాష్ట్రంలో రైతుల నెత్తిన పిడుగు పడినట్టే అనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.కోటి టన్నులు కొనుగోలు చేసేదెవరు?ఈ వానకాలంలో ఇప్పటివరకు 66 లక్షల ఎకరాల్లో వరి సాగైనట్టు వ్యవసాయ శాఖ తన నివేదికలో వెల్లడించింది. ఈ లెక్కన ఎకరానికి సగటున 23 క్వింటాళ్ల ధాన్యం దిగుబడిని అంచనా వేసినా 151 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని భావిస్తున్నారు. ఇందులో సర్కారు 52 లక్షల టన్నులు మాత్రమేకొనుగోలుచేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. దీనిపై సివిల్ సప్లయ్ అధికారులు స్పందిస్తూ ఇది చాలా తక్కువలక్ష్యమని,దీనినిపెంచాలని కోరినట్టుతెలిసింది.దీనిపై ఎఫ్‌సీఐ అధికారులు స్పందిస్తూ.. 'ముందు ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయండి.. ఒకవేళ ఇంకా వస్తే అప్పుడు చూద్దాం' అని అన్నట్టు తెలిసింది. దీంతో రైతులు పండించిన మిగిలిన సుమారు కోటి టన్నుల ధాన్యాన్ని ఎవరు కొనుగోలు చేస్తారనేదిప్రశ్నార్థకంగామారిం ది.కాంగ్రెస్ సర్కారు వైఫల్యమేనా?రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యం, వైఫల్యం రైతులకు శాపంగా మారిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కేంద్ర ధాన్యం కొనుగోళ్ల టార్గెట్‌ను తక్కువగా పెట్టడానికి కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే కారణమనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. సర్కారు పక్కా ప్రణాళికతో వ్యవహరించి కేంద్రానికి నివేదికలు పంపిస్తే కొనుగోలు లక్ష్యం ఇంత తగ్గేదికాదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత సాగు లెక్కల ప్రకారం ఈ సీజన్‌లో ప్రభుత్వం ఎలాంటి కొర్రీలు లేకుండా కొనుగోలు చేస్తే 90 లక్షల టన్నుల నుంచి కోటి టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందనే అంచనాలున్నాయి. రైతులు పండించే మొత్తం 150 లక్షల టన్నుల ధాన్యంలో 30 లక్షల టన్నులు మిల్లర్లు, వ్యాపారులు కొనుగోలు చేసినా, మరో 20 నుంచి 25 లక్షల టన్నులు రైతులు తమ అవసరాలకు నిల్వ చేసుకుంటే మిగిలిన కోటి టన్నులు సర్కారు కొనుగోలు చేయాల్సి వస్తుంది. అలాంటిది 52 లక్షలకేపరిమితంచేయడంపైవిమర్శలు వ్యక్తమవుతున్నాయి.సన్నాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామన్న హామీని తూతూ మంత్రంగా అమలుచేస్తున్న సర్కారు.. దీని నుంచి తప్పించుకోవాలనే ఆలోచనలో ఉన్నట్టు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత వానకాలం బోనస్ పైసలను మూడు నెలల తర్వాత చెల్లించిన సర్కారు.. మొన్నటి యాసంగి బోనస్ పైసలను ఇప్పటివరకూ చెల్లించలేదు. సుమారు రూ.1,200 కోట్ల బకాయిలున్నాయి. బోనస్ వస్తుందన్న ఆశతో ఈ వానకాలంలో రైతులు భారీగా సన్నాలు సాగు చేశారు. సుమారు 60% సన్నాలు సాగు చేసినట్టు అంచనా. దీంతో కొనుగోలు కేంద్రాలకు సుమారు 40-50 లక్షల టన్నుల సన్న ధాన్యం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదే జరిగితే ప్రభుత్వం బోనస్ కింద రైతులకు రూ.2వేల కోట్ల నుంచి రూ.2,500 కోట్ల వరకు చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుత బకాయిలు రూ.1,200 కోట్లు చెల్లించలేక ఆపసోపాలు పడుతున్న సర్కారు.. రూ.2వేల కోట్లు చెల్లించడం కష్టమేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో భాగంగానే ధాన్యం కొనుగోళ్లలో కోత పెడితే%ా% బోనస్ భారం తగ్గించుకోవచ్చనే ఆలోచనలో సర్కారు ఉన్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకే కేంద్రం 52 లక్షల టన్నుల కొనుగోలుకు ఆమోదం తెలిపితే, రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపడంలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# జూబ్లీహిల్స్‌పై కాంగ్రెస్‌లో చర్చ.. అసదుద్దీన్ సూచనలే ప్రామాణికంగా అభ్యర్థి ఖరారు!

**అంజన్ కుమార్ ఔట్.. బొంతు రామ్మోహన్‌కు మొండిచెయ్యి**

**టీపీసీసీ చీఫ్, ఇన్‌చార్జి మంత్రులతో రేవంత్‌రెడ్డి భేటీ**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి దాదాపు ఖరారైనట్టు తెలిసింది. మొదటి నుంచీ ఊహించినట్టుగా ఎంఐఎం ఆశీస్సులు పుష్కలంగా ఉన్న చిన్న శ్రీశైలం యాదవ్ కుమారుడు నవీన్ కుమార్ యాదవ్ వైపే సీఎం రేవంత్‌రెడ్డి మొగ్గుచూపినట్టు తెలిసింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి దాదాపు ఖరారైనట్టు తెలిసింది. మొదటి నుంచీ ఊహించినట్టుగా ఎంఐఎం ఆశీస్సులు పుష్కలంగా ఉన్న చిన్న శ్రీశైలం యాదవ్ కుమారుడు నవీన్ కుమార్ యాదవ్ వైపే సీఎం రేవంత్‌రెడ్డి మొగ్గుచూపినట్టు తెలిసింది. ఇక్కడి నుంచి టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేసిన పార్టీ సీనియర్ నేత అంజన్ కుమార్ యాదవ్, బొంతు రామ్మోహన్‌కు మొండిచెయ్యి చూపినట్టు అత్యంత విశ్వసనీయ సమాచారం. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ముస్లిం ఓటర్ల తర్వాత యాదవ సామాజికవర్గం ఓట్లే ఎక్కువ ఉండటం, ముస్లిం మైనార్టీయేతర అభ్యర్థిని నిలబెడితేనే తమ పార్టీ మద్దతు కాంగ్రెస్‌కు ఉంటుందని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చేసిన సూచనలకు అనుగుణంగానే కాంగ్రెస్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో శనివారం సాయంత్రం కీలక సమావేశం జరిగింది. ఈ భేటీకి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఇన్‌చార్జి మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, గడ్డం వివేక్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధి కార్పొరేటర్లు హాజరయ్యారు. అభ్యర్థి విషయంలో కాంగ్రెస్ నేతలు కసరత్తు చేసి పార్టీ తరఫున టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ చేయించిన రహస్య సర్వేను సీఎం, మంత్రుల ముందు పెట్టినట్టు తెలిసింది.చక్రం తిప్పిన మజ్లిస్.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సుమారు 70 వేల మంది మైనార్టీ ఓటర్లున్నారు. ఆ తర్వాత యాదవ సామాజికవర్గ ఓటర్లే ఎకువ సంఖ్యలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంఐఎం సహకారం కోరింది. అయితే మైనార్టీ లీడర్‌కు కాకుండా ఇతరులెవరికి టికెట్ ఇచ్చినా తమకు అభ్యంతరం లేదని, కాంగ్రెస్‌కు మద్దతిస్తామని , తమ పార్టీ అభ్యర్థిని బరిలో దించబోమని ఎంపీ అసదుద్దీన్ ప్రకటించారు. ఆయన ప్రకటనకు అనుగుణంగానే కాంగ్రెస్ నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. సీక్రెట్ సర్వేలు చేయించిన టీపీసీసీ, ఆశావాహుల లిస్టును వడగట్టి సీఎం రేవంత్‌రెడ్డి ముందు పెట్టినట్టు తెలిసింది. చిన్నశ్రీశైలం యాదవ్ కుమారుడు నవీన్ యాదవ్, అంజన్‌కుమార్ యాదవ్, అనిల్ కుమార్ యాదవ్, బొంతు రామ్మోహన్ తదితరుల పేర్లతో ఫైనల్ లిస్టు తయారు చేసి సమర్పించగా అంతిమంగా నవీన్‌కుమార్ యాదవ్ వైపే రేవంత్‌రెడ్డి మొగ్గ చూపినట్టు తెలిసింది.ముగ్గురు మంత్రులకు సూచనలుఇప్పటికే కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ బాధ్యతలను ముగ్గురు మంత్రులకు అప్పగించింది. నియోజకవర్గాన్ని మూడు భాగాలుగా విభజించింది. ఒకో మంత్రికి రెండు డివిజన్ల చొప్పున కేటాయించింది. మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, తుమ్మల నాగేశ్వర్‌రావు, గడ్డం వివేక్‌కు బాధ్యతలు అప్పగించింది. ప్రతి మంత్రికి ఆరుగురు కార్పొరేటర్ల చొప్పున మొత్తం 18 మందిని సహాయకులుగా పెట్టింది. డివిజన్ల వారీగా మంత్రులు తెచ్చిన సమాచారంపై సమావేశంలో ప్రాథమికంగా చర్చ జరిగినట్టు తెలిసింది. డబ్బుకు వెనుకాడకుండా గల్లీ స్థాయి నేతలను పార్టీలోకి లాగాలని వారికి రేవంత్‌రెడ్డి సూచించినట్టు తెలిసింది.


# అభ్యర్థుల జీవితాలతో ఆటలొద్దు



గ్రూప్-1 విషయంలో భేషజాలకు పోవద్దని పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యుడు, తెలంగాణ ఉద్యమకారుడు సీ విఠల్ ప్రభుత్వానికి, టీజీపీఎస్సీకి సూచించారు. గ్రూప్-1 విషయంలో భేషజాలకు పోవద్దని పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యుడు, తెలంగాణ ఉద్యమకారుడు సీ విఠల్ ప్రభుత్వానికి, టీజీపీఎస్సీకి సూచించారు. హైకోర్టులకు వెళ్లి అభ్యర్థుల జీవితాలతో చెలగాటమాడొద్దని హితవు పలికారు. గ్రూప్-1పై హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఆదివారం 'నమస్తే తెలంగాణ'కు విఠల్ ఇంటర్వ్యూ ఇచ్చారు. గ్రూప్-1 విషయంలో టీజీపీఎస్సీ అభాసుపాలైందని, అప్రతిష్ఠను మూటగట్టుకున్నదని విమర్శించారు. రాజ్యాంగబద్ధ సంస్థ అయిన కమిషన్‌కు ఇది మాయనిమచ్చని, విశ్వసనీయతను కోల్పోయిందని చెప్పారు. ఉద్యోగులను రిక్రూట్ చేయాల్సిన కమిషన్‌లోనే ఉద్యోగులు లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తంచేశారు. కమిషన్‌ను సిబ్బంది కొరత సమస్య వేధిస్తున్నదని, అనుభవం గల వారంతా రిటైర్మెంట్ అవుతున్నారని పేర్కొన్నారు. ఈ 20 నెలల్లో ఉద్యోగులను ఎందుకు రిక్రూట్ చేయలేదని ప్రశ్నించారు.మేం ఆదర్శంగా నిలబెట్టినం"తెలంగాణ ఏర్పాటు తర్వాత కొత్తగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటైంది. అనేక సమస్యలు, సవాళ్లు పీడించినా మేం లెక్కచేయలేదు. ఉద్యోగాల భర్తీ విషయంలో మేం పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదర్శంగా నిలబెట్టినం. దేశంలోనే మొదటిసారి 40 వేల మందికి ఒకేసారి ఆన్‌లైన్ ఎగ్జామ్ నిర్వహించినం. తెలంగాణ ఏర్పాటు తర్వాత 160 పోస్టుల భర్తీకి గ్రూప్-1 మెయిన్స్ ఎగ్జామ్ నిర్వహించి, పకడ్బందీగా ఇంటర్వ్యూలు నిర్వహించాం. అవినీతికి తావులేకుండా ఉద్యోగాలు భర్తీచేశాం. ఇంటర్వ్యూ విధానంలో పేరు, కులం, మతం, రిజర్వేషన్ వ్యక్తిగత వివరాలను అడగొద్దని నిషేధించాం. 36 వేల పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేశాం. గ్రూప్-2, 3, 4, టీఆర్టీ రిక్రూట్‌మెంట్‌ను విజయవంతంగా పూర్తిచేశాం. జీవోలు, అర్హతలపై చిన్న చిన్న కోర్టుకేసులు, కొందరు కోర్టుకెళ్లడంతో ఆలస్యమయ్యిందే తప్ప ఇంత పెద్ద తప్పిదాలు మా హయాంలో జరగలేదు" అని విఠల్ వివరించారు.మూల్యాంకనం లోపాలపుట్ట"గ్రూప్-1 మూల్యాంకనం విషయంలో రూల్స్, నిబంధనలున్నాయి. సుప్రీంకోర్టు తీర్పులున్నాయి. కానీ ఈ నిబంధనలను పట్టించుకోలేదు. దీంతో అనేక తప్పులు జరిగాయి. మాడరేషన్ మెథడ్‌ను అనుసరించలేదు. సీనియర్ మోస్ట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ల చేత మూల్యాంకనం చేయించాల్సి ఉండే. కానీ కాంట్రాక్ట్, తాత్కాలిక సిబ్బంది, ప్రైవేట్ లెక్చరర్లతో మూల్యాంకనం చేయించినట్టు అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. ఫలితాలు త్వరగా ఇవ్వాలన్న ఆత్రుతలో మెయిన్స్ పరీక్షలు ముగిసిన మూడో రోజు నుంచే మూల్యాంకనం ప్రారంభించారని, త్వరగా మూల్యాంకనం పూర్తిచేయాలని ఒత్తిడి తెచ్చారని నిరుద్యోగులంటున్నారు. రోజుకు 20 పేపర్లు దిద్దాల్సి ఉండగా, రోజుకు 80-100 దిద్దించారని చెప్తున్నారు. మాడరేషన్‌ను అనుసరించలేదని హైకోర్టు కూడా చెప్పింది" అని విఠల్ తెలిపారు.

# జాయ సేనాపతి

## చారిత్రక కాల్పనిక నవల



నీలాంబ ఉరివేసుకుని చనిపోయిన మరునాడే.. కళామందిరానికి వచ్చింది లలితాంబ. వెళ్లి దూరంగా కొందరు మహిళా కవయిత్రుల మధ్య కూర్చుంది. ఎక్కడో ఇద్దరి చూపులూ కలుసుకున్నాయి.. విడిపోయాయి. ఇద్దరి మధ్య పూర్తి నిశ్శబ్దం! అదొక నృత్త విన్యాసం.. దాని అర్థం ఆ పరమేష్టికే తెలియాలి!! జీవితం.. కనీసపు శారీరకతృష్ణ కూడా తీరని ఓ ఎండిన మోడుగానే బతుకు ముగిసిపోతుందా!? నీలాంబక్కను తల్పంపై అలా చూసేసరికి ఆరోజు లలితాంబ చేతిని తన గుండెకు తాకించడం తప్పయిందా?.. అప్పటికే తమమధ్య ఆమె కోరుకున్న భోగినీ పండుగ జరిగినట్లు భావించి ఆ సంతోషంలో.. శారీరక బాధల నుంచి విముక్తి కోరుకుని ఉరి వేసుకుందా!? అది కూడా ఖర్మకొద్దీ ఆ రోజునే.. ప్చ్! నీలాంబ మరణం కలిగించిన లోలోన ఘర్షణను మర్చిపోవడానికి అన్నట్లు ఈ పెళ్లిపనులు మీదికెత్తుకున్నాడు జాయచోడుడు. రాత్రింబవళ్లు మరో ఆలోచన రాకుండా అన్నీ తానై నిర్వహిస్తున్నాడు.కాకతీయ సామంత రాజ్యాలన్నీ కూడా గణపాంబ వివాహం తెచ్చిన ఉత్సవ వాతావరణంతో సంబరాలను జరుపుకొంటున్నాయి. సంబరాలతో పులకించిపోతోంది అనుమకొండ మహానగరం. నగరమంతా చలువ తాటాకులతో పెళ్లిపందిరులు వేస్తున్నారు. ఇక కాకతీయకోట, అందులో ఉన్న నియోగాలు, భవనాలు, రాజప్రాసాదాలు, రాజనగరి అన్నిటా సంతోష సందడులే. రాజనగరి మరీమరీ వెలిగిపోతోంది. రాజ్యమంతటా ఆనందసంద్రాలు పొంగి పొరలుతున్నాయి. పెళ్లి బరువు బాధ్యతల నడుమ కాబోయే కాకతీయ వారసులపై ఓ కన్నేసి ఉంచాడు జాయచోడుడు. ముఖ్యంగా పెద్ద మేనల్లుడు రుద్రమదేవుడు, రెండవ మేనల్లుడు మురారిదేవుడు.. వాళ్లిద్దరి కదలికలు, ఉత్సాహ ఉద్వేగాలు.. పెళ్లి సంబరాల్లో వాళ్ల ఆటపాటలు.. అన్నీ పరిశీలిస్తున్నాడు. హరిహరుడు, మురారి విసురునాడులోని గురుకులంలో యుద్ధవిద్యలు అభ్యసిస్తుండగా.. హరిహరుడు కాలధర్మం చెందాడు. మురారి అక్కడే చదువు కొనసాగిస్తున్నాడు. గణపాంబ పూర్తిగా రాజప్రాసాదంలోనే రాజగురువుల వద్ద చదువుకుంటుండగా.. రుద్రమదేవుడు త్రిపురాంతకం గోళకిమఠంలోని విద్యాకేంద్రంలో చదువుతున్నాడు. చదువుతోపాటు యుద్ధవిద్యల్లో కూడా నిష్ణాతుడని విన్నాడు. జాయచోడుని నాజూకు శరీరం రాలేదు గానీ.. అందంలో మేనమామకు తీసిపోడు మురారి. చుట్టూ పదిమంది మిత్రులను వెంటేసుకుని ఎప్పుడూ ఘుల్లుఘుల్లున నవ్వుతూ కేరింతలలో కనిపిస్తున్నాడు మురారి. రుద్రమదేవుడి పక్కన కూడా ఉన్నారు మిత్రులు.. కాదుకాదు అంతా మిత్రురాళ్లు! ఆశ్చర్యపోయాడు. రుద్రమదేవుడు.. గణపతి %-% సోమల దంపతుల ద్వితీయ సంతానం. చూపులకు ఏదో వింత శరీరుడిలా తోచాడు జాయచోడునికి. కాకతీయవంశానికి కాబోయే వారసుడు.. అతని ఆహార్యం వింతగా ఉంది. కంచుకంపై బంగారపు కవచం ధరించాడేమిటి? పరీక్షగా చూస్తే.. అది వక్షస్థలాన్ని నొక్కిపెడుతున్నట్లు! మరింత పరీక్షగా చూస్తే.. చూడకూడని యుక్తవయస్కురాలి యువ సమున్నతాలను దాచడానికి ప్రయత్నం చేస్తున్నట్లుగా తోచింది. సాధారణంగా యుద్ధవీరులైన మహిళలు అలాంటి కవచాలను ధరిస్తారు. కానీ యువ రారాజు, యుద్ధరంగంలో ఉన్నట్లు అక్క పెళ్లిసంబరాలలో దుస్తులపై కవచం ధరించడం ఏమిటి?! రుద్రమదేవుని జనన సమయంలో రాజ్యంలో చెలరేగిన వాద ప్రతివాదాలు గుర్తొచ్చాయి జాయచోడునికి. చతుష్పథం వద్ద మిత్రుల చర్చలు కళ్లముందు కదలాడాయి. ఇతనికోసమా అప్పట్లో రాజ్యమంతా అట్టుడికిపోయింది?! ఇతనా కాబోయే చక్రవర్తి? ఇతనా పరిణత రాజకీయవేత్త, రణరంగ నిపుణుడు, ఆయన కలలోకి వచ్చినా శత్రువు గుండె ఆగి మరణిస్తాడని కవులు కీర్తించే గణపతిదేవుని వారసుడు? అతణ్ని ఎగాదిగా చూసి జాయచోడుని ఆనందం ఆవిరైపోయింది. అప్పుడే రుద్రమదేవుడు కూడా జాయచోడుణ్ని పరిశీలనగా చూస్తున్నాడు. తననే చూస్తున్న రుద్రమదేవుణ్ని చూసి పలకరింపుగా నవ్వాడు జాయచోడుడు. అతను తిరస్కారంగా చూసి మూతి తిప్పుకొని వెళ్లిపోయాడు.

**దిమ్మెరపోయాడు జాయచోడుడు. వీరయువకుడు అలా మూతి తిప్పడం!??**

అభినయాలు ఎన్నిరకాలో, ప్రతి శరీరభాగ కదలికలు ఎలా ఉండాలో సప్రమాణంగా చెప్పగల మహానాట్యకారుడు జాయచోడుడు విభ్రాంతి చెందాడు. ఆ మూతి తిప్పడం?? ఎటువెళ్లినా.. ఏమి చేస్తున్నా.. ఆ మూతి తిప్పుడు దృశ్యమే మరీమరీ జాయచోడుని కళ్లముందు కదలాడుతోంది. అతనిపై దృష్టిపెట్టాడు జాయచోడుడు. అతడు ఎవ్వరితో కలవడంలేదు. పక్కన ఇద్దరు పరిచారికలు అన్నీ సమకూరుస్తూ అతని వెన్నంటి ఉన్నారు. 'వెన్నంటి ఉన్నారు' అనే కంటే.. ఎవ్వరినీ కలవకుండా కాపలా కాస్తున్నారు అనొచ్చు.వెలనాడు కార్యాలయంలోనే పనిచేస్తూ జాయచోడుడు అనుమకొండ వచ్చిన నాటినుంచి తిరిగి ఆయన ఆంతరంగిక వార్తాహరుడుగా వ్యవహరిస్తున్న వృద్ధుడైన అంకమరట్టని పిలిచి రుద్రమదేవుని కదలికలు పరిశీలించమన్నాడు. మరునాడు అంకమరట్ట చెప్పాడు చెవిలో.. "యువరాజుగారిలో అబ్బాయి కంటే అమ్మాయి లక్షణాలు ఎక్కువగా ఉన్నాయని యువకులే నవ్వుకుంటున్నారు. పైగా యువరాజుగారు యువకుల చెయ్యి తగిలినా చిరాకు పడిపోతున్నారట మహారాజా! ఇక భుజంపై చెయ్యి వేస్తే యుద్ధమేనట!". చలువపందిళ్లు వేస్తున్నచోట ఉన్నాడు రుద్రమదేవుడు. యువకులంతా కబుర్లు చెప్పుకొంటూ పనిచేస్తుంటే.. అతను మాత్రం ఇద్దరు చెలికత్తెల మధ్య చెంపకు చెయ్యి ఆన్చి విస్ఫారిత నేత్రాలతో చూస్తున్నాడు. చెలికత్తెలు ఏదో చెప్తున్నారు. ముగ్ధ మనోహరంగా అచ్చమైన తెలుగింటి ఆడపిల్లలా నవ్వుతున్నాడు. నవ్వుతున్నప్పుడు ఆ బుగ్గలపై బుజ్జిబుజ్జి చొట్టలు చూడముచ్చటగా కనిపించీ కనిపించకుండా వచ్చి పోతున్నాయి. జాయచోడుని మనసంతా విచారం అలుముకుంది. రుద్రమదేవుడు కేవలం స్త్రీ అయితే ఎంత కన్నులపండువగా ఉంటుంది! తల్లిలా ఛాయ తక్కువైనా.. అందానికి తిరుగులేదు!!

**భగవంతుడా.. బావగారికి ఎంత పెద్ద పరీక్ష పెట్టావయ్యా!!**

ప్చ్.. బావగారితో వీడి గురించి చర్చించాలి అనుకుంటూ గణపాంబ ఉన్న మందిరంలోకి ప్రవేశించాడు. ఎదురుగా గణపాంబను అలంకరిస్తున్నారు సైరంధ్రులు, పుష్పలావికలు. సహకరిస్తూ హాస్యమాడుతున్న మిత్రురాళ్లు, బంధువుల్లోని యువతులు. అదొక యువ యవ్వన కెరటాలు ఎగసిపడుతున్న సంద్రం. ఆ మందిరమంతా విరిసిన నవ్వుల నవ సుమపరిమళంతో పల్లవించి ప్రవహిస్తోంది. 'తను ఆ యవ్వనప్రాయపు సవ్వడులను దాటిపోయాడేమో..' పలకరింపుగా నవ్వి వెనుదిరిగాడు. "మామా.." పిలిచింది గణపాంబ. ఆగి వెనుదిరిగి చూశాడు. గణపాంబ ఆత్మీయంగా పరిగెత్తుకు వచ్చింది. "వీడు.. నా తమ్ముడు. రుద్రమదేవుడు!". "ఆరోజు తండ్రిగారు పరిచయం చేశారుగా పెద్దతల్లి. కానీ, మాట్లాడలేదు" అన్నాడు రుద్రమదేవుణ్ని ఎగాదిగా చూస్తూ. "రుద్రా.. జాయచోడదేవుడు మామ. వినే ఉంటావు. దైవం ప్రసాదించిన మామ. ఎవరికోగానీ, ఇలాంటి మామ దొరుకడు. మహాయోధులు, మహానాట్యకారులు కూడా. అంతేకాదు తండ్రిగారికి అత్యంత నమ్మకస్తులు.." గొప్పగా చెప్పింది గణపాంబ. "విన్నాను. విన్నాను. పిఠాపుర యుద్ధంలో తండ్రిగారికి ఆయుధం అందించిన తీరు తండ్రిగారు ఎప్పుడూ చెబుతుంటారు. త్రిపురాంతకంలో మా యుద్ధగురువులు కూడా మామ ప్రతిభను పాఠాల వేళ ప్రస్తావిస్తుంటారు. ఇప్పుడు దగ్గరగా చూస్తున్నాను" అన్నాడు రుద్రమదేవుడు తిప్పుకొంటూ.అతని గొంతు.. హతవిధీ! ఎంత అన్యాయం చేశాడు దేవుడు. గొంతుకూడా స్త్రీలాలిత్యంతో ఎంత శ్రావ్యంగా ఉంది! రాత్రి ఆంతరంగిక మందిరంలో గణపతిదేవుడితో అన్నాడు జాయచోడుడు. "రుద్రమదేవుడి అంశంలో.. దేవుడు అన్యాయం చేశాడు బావగారు!". పెళ్లి ఏర్పాట్లలో చాలా అలసిపోయినట్లు ముఖం పెట్టాడు గణపతిదేవుడు. "వాడు.. అక్కడే ఇంకా బాగాచదివి ప్రవర్ధిష్ణువు కావాలి. కానీ, అక్కపెళ్లి చూడాల్సిందేనని పట్టుబట్టి మరీ వచ్చాడు. ప్చ్! నిద్ర వస్తోంది జాయా.." అన్నాడు ఆవులిస్తూ. ఆయన ముక్తసరిగా సంభాషణ ముగించి.. 'వెళ్లిపో!' అన్నట్లు మాట్లాడటం ఆశ్చర్యపరచింది. మరునాడు రాజనగరిలో వివాహానికొచ్చిన అతిథులకు నాట్య ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. మొదటి ప్రదర్శనే జాయచోడుని నృత్తం. తొలి ప్రదర్శన కావడం.. అదీ జాయచోడుడు నర్తించనుండటంతో రాజనగరి నాట్యమండపం కిక్కిరిసిపోయింది.అందరూ ఆయన నృత్త విన్యాసాన్ని శారీరక కదలికలను విభ్రాంతితో చూస్తున్నారు. సాక్షాత్తూ నటరాజు కైలాసం వీడి అనుమకొండ వచ్చినట్లు.. ఆడుతున్నాడు జాయచోడుడు. కానీ, అతనిలో ఏకాగ్రత లేదు. భావప్రకటన విరుద్ధంగా ఉంది. పాద ముద్రలు తడబడుతున్నాయి. హస్తముద్రలైతే ఘోరం. కానీ, ప్రేక్షకులు ఎప్పటిలాగే విస్మయంతో చప్పట్లు కొట్టి ఆయనను అభినందనలతో ముంచెత్తారు. తీవ్ర విషాదంలో కూరుకుపోయాడు జాయచోడుడు. మొదటిసారి తను నృత్తంలో తప్పటడుగులు వేశాడు. నటుని తాదాత్మ్యత కోల్పోయాడు. విన్యాస విచిత్రాలకు మాత్రమే సాధారణ ప్రేక్షకులు మైమరుస్తారు. కానీ నాట్య ప్రవీణులు చూస్తే ముఖాన ఊస్తారు. పూర్తిగా ఘోరమైన మార్గినృత్తం. దీనికంటే ఓ మారుమూల పల్లెటూరిలో దేశీ ప్రదర్శన ఉత్తమం. తల వంచుకుని రంగమండపం దిగిపోతున్న జాయచోడుడు.. ప్రేక్షకుల్లో ఓ యువతి తనను పరికించి చూడటం గుర్తించాడు. ఎవరీమె? ఎక్కడో చూచినట్లు తెలుస్తోంది. ఎవరీమె.. ఎవరై ఉంటారు?.. ఆమె చేతులు జోడించి అభినందనగా చప్పట్లు చరచి తిరిగి చేతులు జోడించి నమస్కరించి అభినందనగా చూసి మాయమైంది.ఆ పిల్లను చూశాక అతని నృత్త విఫలత తాత్కాలికంగా పక్కకుపోయింది. ఎవరీ పిల్ల?! ఎక్కడ చూశాను అనే ఆలోచన పెరిగిపోయింది. వివాహం క్రతువు పదిరోజులు. ముందువెనకా సంబరాలు మొత్తంగా నెలరోజులు. ఇటు వియ్యాలవారి ఆచార వ్యవహారాలను సమాదరిస్తూ, అటు గణపతిదేవునికి, సోమలదేవికి సహకరిస్తూ శాస్త్రీయ వివాహతంతులలోనూ జాయచోడుడే. యువకులతో చెడుగుడు, యువతులతో పాత్ర గొండ్లి, గుర్రం భంజలి.. అందరినీ కలిపి బిళ్లంగోడు.. అలాగే యువతీ యువకులకు లాస్యనాట్యం, దండరాసకం నేర్పించి, ఆడించి, ఆడి, నాట్యం చేసి నవ్వించి కవ్వించి పెళ్లి వేడుకలను మరపురాని మధుర సంఘటనగా లిఖించాడు. అప్పగింతల వేళ రాజ ప్రాసాదమంతా ఉద్వేగపు కన్నీటిలో

# ప్రొటీన్ ఎక్కువగా తీసుకుంటున్నారా.. ఈ సైడ్ ఎఫెక్ట్స్ తప్పవు



మనిషి ఆరోగ్యానికి ప్రొటీన్ ఎంతో మేలు చేస్తుంది. కానీ, మోతాదు మించితే రక్తంలో కలిసే ప్రొటీన్ విషంగా మారుతుంది. అందుకే మనిషి బరువును బట్టి అవసరమైన ప్రొటీన్ ను లెక్కగట్టి తీసుకోవాలంటున్నారు నిపుణులు. కిలో శరీరబరువుకు 0.8 గ్రాముల ప్రొటీన్ మాత్రమే అవసరం. కాబట్టి మీ బరువును బట్టి మీకెంత ప్రొటీన్ అవసరమో లెక్క వేసుకోవచ్చు. బరువు తగ్గేందుకు, కండరాల నిర్మాణానికి, కణాల రిపేర్ చేయడానికి ప్రొటీన్ చాలా అవసరం. అయితే ప్రొటీన్ అధికంగా ఆహారాన్ని అపరిమితంగా తింటే మాత్రం ఆరోగ్య సమస్యలు వస్తాయి.

### దాహం పెరుగుతుంది

శరీరంలో ప్రొటీన్ ఎక్కువైతే శరీరం నీరసించి పోతుంది. తీవ్రమైన దాహం కలుగుతుంది. ఎందుకంటే.. అధిక ప్రొటీన్ వల్ల శరీరానికి ఎక్కువ నీరు కావాల్సి వస్తుంది. దాని వల్ల విపరీతమైన దాహం వేస్తుంది. దీనికి కారణం ప్రొటీన్లో ఉండే నత్రజని. ఇది అధికంగా రక్తంలో చేరడం వల్ల ఇలాంటి మార్పులు కలుగుతాయి. దీని వల్ల మూత్రపిండాలపై అధిక భారం పడుతుంది. వ్యర్థాలను బయటకు పంపేందుకు అధికంగా కష్టపడాల్సి వస్తుంది. ఎంత నీరు తాగిన శరీరానికి సరిపోదు. దీనివల్ల శరీరం బలహీనంగా మారిపోతుంది. తలనొప్పి ఎక్కువైపోతుంది. బరువు తగ్గి సన్నగా మారిపోతారు.

### నోటి దుర్వాసన దీని లక్షణమే..

చాలా మంది నోటి దుర్వాసనతో బాధపడుతుంటారు. ఇందుకు ఆహారంలో అధిక ప్రొటీన్ కూడా కారణమేనంటున్నారు. ప్రొటీన్లో ఉండే రెండు ఆమ్లాల తీవ్రమైన దుర్గంధాన్ని కలిగిస్తాయి. ఇందుకోసం కూడా అధికంగా నీళ్లు తాగాల్సి వస్తుంది.

### మలబద్ధకం

ప్రొటీన్ శరీరంలో అధికమైతే మలబద్ధకం సమస్య కూడా ఎక్కువవుతుంది. కార్బోహైడ్రేట్లు తగ్గి, ప్రొటీన్ పెరిగితే మాత్రం ఈ సమస్య మరీ తీవ్రంగా మారుతుంది. ప్రొటీన్ ఉండే ఆహారం అధికంగా తిన్నామనిపిస్తే, కార్బోహైడ్రేట్లు ఉండే ఆహారాన్ని అధికంగా తినాలి.

### ప్రొటీన్ అధికంగా ఉండే పదార్థాలు...

కొన్ని ఆహారాల్లో ప్రొటీన్ అధికంగా దొరుకుతుంది. మటన్, చికెన్, గుడ్లు , చేపలు, రొయ్యలు, పాలు, పెరుగు, చీజ్, నట్స్ (బాదం, జీడిపప్పు,వాల్నట్స్, గుమ్మడి గింజలు, నువ్వులు, సన్ ఫ్లవర్ గింజలు, టోఫు, అన్ని రకాల బీన్స్, శెనగలు... వీటన్నింటిలో ప్రొటీన్ ఉంటుంది.

### ఒంటి నొప్పులు..

ప్రొటీన్ ఎక్కువగా ఉండే ఆహారాలు శరీరంలో వేడిని కలిగిస్తాయి. ఉదాహరణకు చికెన్, గుడ్లు, రొయ్యలు వంటివి. వీటిని మోతాదుకు మించి తీసుకుంటే ఒంటి నొప్పులు వేధిస్తాయి.

# తిరుమల, విశాఖ ఎర్రమట్టి దిబ్బలకు అంతర్జాతీయ ఖ్యాతి

**యునెస్కో తాత్కాలిక జాబితాలో తిరుమల, ఎర్రమట్టి దిబ్బలు**

**ప్రపంచ వారసత్వ గుర్తింపు దిశగా కీలక ముందడుగు**

**భారత్ నుంచి మొత్తం ఏడు ప్రదేశాలకు చోటు**

**జాబితాలో డెక్కన్ ట్రాప్స్, మేఘాలయ గుహలు కూడా**

**ఎక్స్ వేదికగా ప్రకటించిన భారత ప్రతినిధి బృందం**






ఆంధ్రప్రదేశ్‌లోని రెండు ప్రఖ్యాత సహజ సంపదలకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కే అవకాశం ఏర్పడింది. కలియుగ వైకుంఠంగా పేరుగాంచిన తిరుమల కొండలు, విశాఖపట్నంలోని ఎర్రమట్టి దిబ్బలు యునెస్కో ప్రపంచ వారసత్వ సంపద తాత్కాలిక జాబితాలో చోటు సంపాదించుకున్నాయి. ఇది ప్రపంచ వారసత్వ హోదాను సాధించే దిశగా ఒక కీలకమైన ముందడుగు.భారత్ నుంచి మొత్తం ఏడు సహజ వారసత్వ ప్రదేశాలను యునెస్కో తన తాత్కాలిక జాబితాలో చేర్చినట్టు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. యునెస్కోలో భారత శాశ్వత ప్రతినిధి బృందం ఈ విషయాన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' ద్వారా అధికారికంగా ప్రకటించింది. దీంతో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఈ రెండు ప్రదేశాలు ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు పొందనున్నాయి.ఈ జాబితాలో ఏపీకి చెందిన ప్రదేశాలతో పాటు, మహారాష్ట్రలోని పాంచని-మహాబలేశ్వర్‌లోని డెక్కన్ ట్రాప్స్, కర్ణాటకలోని ఉడుపిలోని సెయింట్ మేరీస్ ఐలాండ్ క్లస్టర్, మేఘాలయలోని మేఘాలయన్ ఏజ్ గుహలు ఉన్నాయి. అలాగే, నాగాలాండ్‌లోని నాగా హిల్ ఓఫియోలైట్, కేరళలోని వర్కాల క్లిఫ్ కూడా ఈ జాబితాలో స్థానం దక్కించుకున్నాయని అధికారులు తెలిపారు. తాత్కాలిక జాబితాలో చోటు దక్కించుకోవడం ప్రపంచ వారసత్వ హోదా పొందడంలో మొదటి, కీలకమైన అడుగుగా భావిస్తారు.

రమాయణం

# అమ్మగార్లు.. అయ్యగార్లు

మొదట్లో మా ఇంట్లో వంటకు అయ్యగారు ఉండేవారు. అయితే, మేము మిడిల్ స్కూల్‌కు వచ్చేసరికి అమ్మే వంట చేసేది. ఏరోజూ ఏడెనిమిది మందికి తక్కువ కాకుండా తను వండాల్సి ఉండేది. అయినా.. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో వంటల కోసం అయ్యగార్లు, అమ్మగార్లూ వచ్చేవారు. 'ఆడ ఇక మా నాన్న తన అమ్మమ్మకూ, తాతయ్యకూ దత్తపుత్రుడు కనుక వాళ్లిద్దరికీ తద్దినాలు పెట్టేవాడు. అది చాలా ఖర్చు, శ్రమతో కూడిందైనా, నాన్న తన ఎనభై మూడో ఏట చనిపోయేదాకా.. సుమారు తన పద్నాలుగో ఏట నుంచీ.. అంటే డబ్బై ఏళ్లపాటు ఎంతో శ్రద్ధగా ఆబ్దికాలు పెట్టేవాడు. "ఎందుకు నానా ఈ తద్దినం పెట్టడం?!" అని ఓసారి అడిగాను. దానికి నాన్న ఎంతో ఓపిగ్గా.. "మనం రోజూ అన్నం తింటం గద! మరి పై లోకానికి పోయినోళ్లకు ఎవరు పెడతరు?! మనకు ఒక సంవత్సరం అయితె వాండ్లకు ఒకరోజు అన్నట్టు. అందుకోసం వాండ్లకు ఏడాదికొక్కసారి పిండాలు పెట్టాలె. దాన్ని కాకులకో, పక్షులకో పెడుతం. వాండ్లు పక్షుల రూపంల ఒచ్చి తినిపోతరని, అట్ల వాండ్ల దీవెనలు ఉంటయని పెద్దవాండ్ల నమ్మకం!"



అని చెప్పాడు. అట్లాగే ఇంకోమాట కూడా చెప్పాడు.. "పెద్దవాండ్ల విశ్వాసం కోసం అది చెయ్యాలె. ఆ పేరుతోటి ఆరోజు ఒక పదిమంది ఆకలితోటి ఉన్నవాండ్లకు భోజనం పెడితే బాగుంటదని నాకనిపిస్తది".. ఆ మాట నాకు ఇప్పటికీ గుర్తుంది. వారం ముందే ఓ జీతగాడిని వెంటపెట్టుకుని వెళ్లి కిరాణా సామాను తెచ్చేవాడు నాన్న. అప్పుడే కాదు.. నాన్న ఎప్పుడు ఇంట్లోకి సామాను తెచ్చినా నాకూ, అక్కకూ చెరో బిస్కట్ ప్యాకెట్ తెచ్చి ఇచ్చేవాడు. మేము వాటికోసమే ఎంతో ఆత్రంగా ఎదురు చూసేవాళ్లం. అదే మాకు చాలా గొప్ప ఔట్ సైడ్ ఫుడ్. అదికూడా తరచుగా ఉండేది కాదు. ఏదైనా ఇంట్లో చేసింది తినడమే! తద్దినం రోజు ఏడింటికల్లా మా పక్కఊరు చాగల్లు నుంచి సింహయ్యగారు, ఆయన కొడుకు కేశవయ్యగారు వచ్చేవారు. ఆరోజు వీళ్లైనంత వరకూ నేను బడి ఎగ్గొట్టడం తప్పనిసరి అని వేరే చెప్పక్కర్లేదుగా! వాళ్లు వస్తూనే మడిపంచెలు కట్టుకుని వంటింట్లో దూరేవారు. అమ్మకు ఒక్క వంట తప్పేది కానీ, మిగతా అన్ని పనులూ పెరిగేవి. ఓ పది రకాల వంటకాల కోసం బోలెడు కూరగాయలు కోసి, మిగతా వంట సామానంతా సిద్ధం చేసి ఉంచేది. వాళ్లు పిలిస్తే చాలు.. "ఏం గావాలె అయ్యగారూ!" అంటూ సిద్ధంగా ఉండేది. దగ్గరి మూడు కుటుంబాల బంధువులు భోజనాలకు వచ్చేవారు. ఇంకా పదిమంది దాకా పనివాళ్లకు, ఆరోజున ఎందరొస్తే అందరు బిచ్చగాళ్లకు భోజనాలు పెట్టడం అమ్మవంతే అయ్యేది. మేము కాస్త పెద్దయిం తరువాత వడ్డనలు చేసేవాళ్లం. అప్పుడు గ్రైండర్లు, మిక్సర్లు లేవు గనుక.. అయ్యగార్లు పెద్దరోటి ముందు కూచుని పప్పు రుబ్బేవారు. వాళ్లు చేసే గారెలు భలే రుచిగా ఉండేవి. మమ్మల్ని వంట చేసేటప్పుడు ఆ దరిదాపులక్కూడా రానిచ్చేవారు కాదు. మాకేమో మగవాళ్లు ఎలా వండుతారో చూద్దామని కుతూహలం. "ఇటు దిక్కు రావొద్దు.. మడి!" అనేవారు. ఇంకొక బ్యాచ్ బ్రాహ్మలు వచ్చి ఏవో మంత్రాలు చదివి నాన్నచేత తద్దినం పెట్టించేవారు. తరువాత అందరం వరుసగా కింద చిన్న చాపల మీద కూచొని.. ముందు విస్తర్లు పరుచుకుని ఉంటే, వాళ్లే వడ్డన చేసేవారు. సింహయ్య గారు అప్పటికే చాలా పెద్దాయన. ఆయనకు వంగడం వచ్చేది కాదు. అన్నిటినీ నిలబడే అంతెత్తునుంచి తపుక్కున విస్తట్లో వేసేవాడు. అయినా మేము భయంతో ఏమీ అనేవాళ్లం కాదు. ఆ తరువాత చాలా ఏళ్లపాటు కేశవయ్యగారు కూడా వచ్చేవాడు. నాన్న చనిపోయాక ఇక మా పుట్టింట్లో తద్దినాలు పెట్టడం ఆగిపోయింది. కొన్నాళ్లకు కేశవయ్యగారు మంచాన పడ్డాడని తెలిసి వెళ్లి చూసొచ్చాను. ఆయన పోయినా ఇప్పటికీ ఆ కుటుంబంతో టచ్‌లోనే ఉన్నాం. మా చిన్నప్పుడు కూనూరు నుంచి లక్ష్మయ్యగారు, వాళ్లన్నయ్య మత్స్యయ్యగారు మా ఇంటికి వచ్చి పోతుండేవారు. "గీ మత్స్యయ్య ఏం పేరు? గీయిన మనిషే గద.. చేప పేరు పెట్టుకున్నడేంది?!" అని అమ్మను అడిగాను. "నీకు కోతి మాటలు బాగ ఎక్కువయినయ్! శ్రీ మహావిష్ణువు దశావతారాలల్ల మొదటిది ఏంది?!" అన్నది అమ్మ. నాకు ఠక్కున గుర్తొచ్చింది. "తిరుపతి, యాదగిరి, సింహాచలం.. అని దేవుని గుళ్లుండే ఊరి పేర్లు పెట్టుకున్నట్టే.. మత్స్యగిరి, వరాహగిరి, కూర్మనాథం అని కూడా పెట్టుకుంటరు" అన్నది అమ్మ. అప్పుడర్థమైంది. ఇంతకూ ఈ మత్స్యయ్యగారి గురించి చెప్పొచ్చేదేంటంటే.. ఈయన ఎప్పుడూ మా అక్కాచెల్లెళ్లిద్దరి మధ్యలో ఏదోఒక గొడవో, పోటీనో పెట్టి తమాషా చూద్దామనుకునేవాడు. మేమేం తక్కువా?! ఆదర్శ అక్కాచెల్లెళ్లం మరి! మాకు పెద్దగా కొట్లాటలే వచ్చేవి కావు. ఆయన మా పుట్టినరోజులు గుర్తు పెట్టుకుని ఒకరోజు ముందుగానే వచ్చేవాడు. పుట్టినరోజంటే పెద్దగా కేక్ కట్‌చేయడం, స్నేహితుల్ని పిలవడం, సెలెబ్రేట్ చేయడం లాంటివి మాకు తెలియదు. ఆరోజు తలంటు పోసుకోవడం, ఉన్నంతలో కొత్త బట్టలు వేసుకోవడం చేసేవాళ్లం. అమ్మ ఏదైనా స్వీట్ చేసేది. ఈ మత్స్యయ్యగారు రాగానే.. "పోయినేడు మీ చెల్లె పుట్టినరోజుకు లడ్డూలు చేయించింది అమ్మ. మరి నీ పుట్టిన్రోజుకు ఏం చెయ్యాలె చెప్పు?! మీ అమ్మను అడుగు" అంటూ అక్కను రెచ్చగొట్టేవాడు. ఇక అక్క లడ్డూలు చేయించమని అమ్మ వెంటపడేది. ఆ తరువాత వచ్చే నా పుట్టినరోజు కూడా అంతే! "మీ అక్క పుట్టినరోజుకు లడ్డూలు చేసిన్రు. నీకు గూడ గవ్వే అయితె ఏం బావుంటది?! మంచిగ మైసూర్ పాక్ చేయించుకో.. అమ్మ తోటి చెప్పుపో!" అనేవాడు. "ఏం జెయ్యాల్నో అమ్మకు తెల్సు" అనేదాన్ని నేను. ఈయన కథ ఇలా ఉంటే.. అప్పుడప్పుడూ మా ఇంటికి కూనూరు నుంచి అండమ్మగారూ, లక్ష్మయ్యగారూ వచ్చేవారు. వాళ్ల ముచ్చట్ల గురించి వచ్చేవారం చెప్పుకొందాం!

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 16 - 09 - 2025



# చిరంజీవితో 'మిరాయ్' దర్శకుడు సినిమా

తేజ సజ్జా, మంచు మనోజ్, శ్రియ కీలక పాత్రల్లో నటించిన ఫాంటసీ అడ్వెంచర్ మూవీ మిరాయ్... దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని ఈ చిత్రంతో పాన్ ఇండియా రేంజ్‌లో గుర్తింపు పొందాడు. సుమారు పదేళ్లుగా సినీ రంగంలో ఉన్న ఆయన మిరాయ్‌తో భారీ హిట్ అందుకున్నారు. అయితే, తాజాగా మెగాస్టార్ చిరంజీవితో కార్తీక్ సినిమా ఛాన్స్ దక్కించుకున్నాడు. కానీ, దర్శకుడిగా కాదు. వాల్తేరు వీరయ్య విజయం తర్వాత చిరంజీవి, దర్శకుడు బాబీ కాంబినేషన్‌లో మరో సినిమా రానున్న విషయం తెలిసిందే. ఈ సినిమాని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించే అవకాశముంది. త్వరలోనే సెట్స్ మీదకు ఈ ప్రాజెక్ట్ వెళ్లనుంది. ఈ మూవీకి సినిమాటోగ్రాఫర్‌గా కార్తిక్ ఘట్టమనేని చేయబోతున్నారు. మెగాస్టార్‌తో తొలిసారి ఆయనకు ఛాన్స్ రావడంతో ఆయన సంతోషంగా ఉన్నట్లు తెలుస్తోంది. నిన్ను కోరి, ఎక్స్‌ప్రెస్ రాజా,ధమాకా, కార్తీకేయ, చిత్రలహరి వంటి సినిమాలకు ఆయన సినిమాటోగ్రాఫర్‌గా పనిచేశారు. తాజాగా విడుదలైన మిరాయ్ మూవీ సినిమాటోగ్రాఫర్ కూడా కార్తిక్ కావడం విశేషం. సినిమాటోగ్రాఫర్‌గా కార్తీక్‌కు మంచి గుర్తింపు ఉంది. దర్శకుడిగా పనిచేస్తూనే ఆయన తన కెమెరాకు కూడా పని చెప్తారు. డైరెక్టర్‌గా తొలిచిత్రం సూర్య వర్సెస్ సూర్య తర్వాత మిరాయ్‌తో భారీ హిట్ అందుకున్నారు.



## బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న బెల్లంకొండ 'కిష్కిందపురి'

టాలీవుడ్‌లో యువ హీరోగా తనకంటూ ఒక ప్రత్యే కతను చాటుకుంటున్న బెల్లంకొండ శ్రీనివాస్‌కు తాజాగా విడుదలైన 'కిష్కిందపురి' చిత్రం అద్భుతమైన విజయాన్ని అందించింది. వివిధ జానర్‌లలో సినిమాలు చేస్తూ వెళ్తున్న బెల్లంకొండ శ్రీనివాస్.. గతంలో 'జయ జానకి నాయక'తో యాక్షన్ ఎంటర్టైనర్‌గా, 'రాక్షసుడు'తో సస్పెన్స్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులను మెప్పించారు. ఇప్పుడు 'కిష్కిందపురి'తో హారర్ జానర్‌లో అదరగొట్టారు. సెప్టెంబర్ 12న విడుదలైన 'కిష్కిందపురి' చిత్రం మొదటి రోజు నుంచే సూపర్ హిట్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. ఈ సినిమా విడుదలైన కేవలం రెండు రోజుల్లోనే బ్రేక్ ఈవెన్ మార్కును దాటేసి టాలీవుడ్‌లో ఒక సంచలనంగా నిలిచింది. పక్కా హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమాకు మౌత్ టాక్ బాగా కలిసొచ్చింది. మొదటి రోజు 50 వేల టికెట్లు అమ్ముడవగా.. రెండో రోజు ఏకంగా 75 వేల టికెట్లు అమ్ముడ య్యాయి. ఇటీవలి కాలంలో టాలీవుడ్‌లో హారర్ సినిమాలు ప్రేక్షకులను పెద్దగా మెప్పించలేక పోతున్నాయి. అలాంటి సమయంలో 'కిష్కిందపురి' మంచి కథ, కథనంతో ప్రేక్షకులకు కొత్త అనుభూ తిని ఇచ్చిందని చెప్పవచ్చు. సినిమా కథనంలో అనవసరమైన హంగులు లేకుండా అనుకున్న పాయింట్‌ను స్పష్టంగా తెరపై చూపించడంలో చిత్ర బృందం సక్సెస్ అయింది.

# ప్రముఖ దర్శకుడికి డాక్టరేట్ ప్రదానం

ప్రముఖ చిత్ర దర్శకుడు వెట్రిమారన్ గౌరవ డాక్టరేటు పొందారు. చెన్నైలోని ప్రముఖ యూనివర్సిటీ వేల్స్ ఇన్‌స్టిట్యూట్ తరపున ప్రదానం చేశారు. చెన్నైలోని పల్లవరంలో ఉన్న వేల్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ 15వ స్నాతకోత్సవం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. సినీ పరిశ్రమలో అద్భుత విజయం సాధించిన శ్రీ గోకులం గ్రూప్ వ్యవస్థాపకుడు ఛైర్మన్ ఎ.ఎం. గోపాలన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనేక చిత్రాలకు దర్శకత్వం వహించి జాతీయ అవార్డులు గెలుచుకున్న దర్శకుడు వెట్రి మారన్‌కు గౌరవ డాక్టరేట్‌లను వారు ప్రదానం చేశారు. వడచెన్నై, అసురన్, విడుదలై, ఆడుకాలమ్,కాక్క ముట్టై వంటి అవార్డ్ విన్నింగ్ చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించారు. అనంతరం క్రికెట్‌లో అద్భుతంగా రాణించిన క్రికెటర్ అశ్విన్‌కు కూడా గౌరవ డాక్టరేట్ అందించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 4,992 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వేల్స్ ఎడ్యుకేషన్ గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రీతా గణేశ్, రిజిస్ట్రారర్ డాక్టర్.పి.శరవణన్, వైస్ ఛాన్సలర్ డాక్టర్.ఎం.భాస్కరన్, అసోసియేట్ ఛాన్సలర్ డాక్టర్.ఎ.జ్యోతి మురుగల్, ప్రొఫెసర్లు, యూనివర్సిటీ సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. గతంలో ఇదే యూనివర్సిటీ నుంచి మెగా హీరో రామ్ చరణ్ కూడా గౌరవ డాక్టరేట్ పొందారు.



# సినిమాలు వదిలేసి జ్యోతిష్కురాలిగా మారిన హీరోయిన్.. 700 కోట్ల కంపెనీకి యజమాని..

సినీరంగంలో నటీనటుల అభిప్రాయాలు భిన్నంగా ఉంటాయి. ఇండస్ట్రీలో స్టార్ డమ్ ఉన్న చాలా మంది హీరోయిన్లు వేరే రంగాన్ని సైతం ఎంచుకుంటున్నారు. నటన నుండి కొత్త రంగాన్ని ఎంచుకున్న అలాంటి నటి ఒకరు ఉన్నారు. ఒకప్పుడు టాప్ హీరోయిన్. ఇప్పుడు మాత్రం జ్యోతిష్యం చెబుతుంది. బాలీవుడ్, టాలీవుడ్ ఇండస్ట్రీలలో స్టార్ హీరోలతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది. అప్పట్లో ఆమె అందం, నటనకు ఫాలోయింగ్ ఎక్కువగా ఉండేది. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ పేరు తులిప్ జోషి. యష్ రాజ్ ఫిల్మ్స్ చిత్రం 'మేరే యార్ కి షాదీ' ద్వారా నటి తులిప్ సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె అభిమానుల మనస్సులలో ఆమెకు భిన్నమైన ఇమేజ్‌ను సృష్టించింది. ఆమె రాత్రికి రాత్రే స్టార్ అయ్యింది. కానీ కొన్ని సినిమాలు చేసిన తర్వాత, ఆమె బాలీవుడ్‌ను విడిచిపెట్టి నటనకు దూరంగా ఉంది. తులిప్ జోషికి స్కూల్ రోజుల నుంచే మోడలింగ్ ఆఫర్లు రావడం ప్రారంభించాయి. కానీ ఆమె గ్రాడ్యుయేషన్ తర్వాతే సినిమా రంగంలోకి అడుగుపెట్టింది. తులిప్ జోషి మొదటి సినిమా 'మేరే యార్ కి షాదీ హై'. 2014లో, ఆమె సల్మాన్ ఖాన్ నటించిన 'జై హెూ' చిత్రంలో కనిపించింది. ఆ తర్వాత ఆమె సినిమాలకు దూరమయ్యింది. ప్రస్తుతం సినిమాలు వదిలేసి తులిప్ ఎంచుకున్న రంగం జ్యోతిష్యం. ఇప్పుడు ఆమె జ్యోతిష్కురాలిగా మారింది. అంతే కాదు, ఆమె తన భర్త కంపెనీని కూడా నిర్వహిస్తోంది. తులిప్ జోషి భారత సైన్యంలో కెప్టెన్‌గా ఉన్న వినోద్ నాయర్‌ను వివాహం చేసుకుంది. వినోద్ భారత సైన్యంలోని పంజాబ్ రెజిమెంట్‌లోని 19వ బెటాలియన్‌లో %జూ%గా ఉన్నారు. 1995 వరకు భారత సైన్యంలో పనిచేసిన తర్వాత వినోద్ నాయర్ సైన్యం నుండి రిటైర్ అయ్యి బిజినెస్ రంగంలో రాణిస్తున్నారు. ప్రస్తుతం అతడు కిమ్మాయ అనే కన్సల్టింగ్ కంపెనీని రన్ చేస్తున్నారు. ఇప్పుడు ఆ కంపెనీ విలువ రూ.700 కోట్లు.



## మృణాల్ ఠాకూర్ బ్యూటీ సీక్రెట్ ఇదే..! సోషల్ మీడియాలో రివీల్ చేసిన హీరోయిన్..!

'సీతారామం'తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన నటి మృణాల్ ఠాకూర్. అభినయంతో పాటు సహజ సౌందర్యంతో ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నది. చాలామంది బయటకు వచ్చిన సందర్భాల్లో మేకప్ లుక్‌లో కనిపిస్తుంటారు. కానీ, వారికి భిన్నంగా మృణాల్ మాత్రం నేచురల్‌గానే కనిపిస్తుంది. ఈ బ్యూటీ చర్మం ఎప్పుడూ కాంతివంతంగానే మెరుస్తూ ఉంటుంది. అయితే, తన బ్యూటీ సీక్రెట్‌ను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో షేర్ చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోలో మృణాల్ తాను రాత్రి పడుకునే ముందు ముఖానికి ఓ ఆయిల్‌ను అప్లయ్ చేసుకుంటానని చెప్పింది. ఆ ఆయిల్ వాడటాన్ని తన తల్లి సలహాతోనే ప్రారంభించానని చెప్పింది. అదే విషయాన్ని తల్లిని అడిగి మరింత వివరించాలన కోరింది. ఇంతకీ ఆ నూనే ఖరీదైన దేమీ కాదు. అందరూ వినియోగించే బాదం నూనే అని చెప్పింది. తన తల్లి సూచించిన ఈ చిట్కా తన చర్మానికి విశేషమైన కాంతిని ఇస్తుందని మృణాల్ చెప్పుకొచ్చింది. బాదం నూనెలో విటమిన్-ఈ, ఒమేగా ఫ్యాటీ యాసిడ్లు, ప్రొటీన్లు, ఇతర ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. ఇది సహజ మాయిశ్చరైజర్‌లా పని చేస్తుంది. అంతేకాక, యాంటీ-ఏజింగ్ లక్షణాలు ఉండటం వల్ల చర్మం యువకంగా కనిపించడానికి తోడ్పడుతుంది. వయస్సు ప్రభావాలు తొందరగా కనిపించకుండా అడ్డుకుంటుంది. ఇక కళ్ల కింద కనిపించే నలుపు వలయాలు, చర్మం ఉబ్బినట్లు కనిపించే సమస్యలకు కూడా బాదం నూనె సమర్థంగా పని చేస్తుంది. ఆ భాగంలో మృదువుగా మసాజ్ చేయడం వల్ల మంచి ఫలితాలు కనిపిస్తాయని సౌందర్య నిపుణులు సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా.. మృణాల్ ఖరీదైన కొనుగోలు చేయడం ఏమాత్రం నచ్చదట. ఖరీదైన బట్టలు కొనుగోలు చేసినా వాటితో ఎలాంటి ఉపయోగం లేకుండా దాచి ఉంచాల్సి వస్తుందని అభిప్రాయపడింది. ఇప్పటి వరకు తాను కొనుగోలు చేసిన ఖరీదైన డ్రెస్ రూ.2వేలు మాత్రమేనని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. స్టార్ హీరోయిన్ అయినా తక్కువ ధరల్లోనే డ్రెస్‌లు కొనుగోలు చేస్తానని చెప్పడంతో అందరూ షాక్ అవుతున్నారు. మృణాల్ ఠాకూర్ మూవీ ఈవెంట్స్, ఇతర ఫంక్షన్లకు హాజరైన సందర్భంలోనే ఖరీదైన వస్త్రాలను ధరిస్తుండగా.. వాటిని రెంట్ తీసుకొని ధరిస్తుందట. భారీ ధర దుస్తులను కొనుగోలు చేయడం నచ్చదని.. బదులుగా ఆ డబ్బులను ఫుడ్, ప్రాపర్టీస్ కొనుగోలు చేసేందుకు ఖర్చు చేస్తానని చెప్పడం విశేషం. మృణాల్ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. మృణాల్ మరాఠి కుటుంబంలో పుట్టి పెరిగింది. 2012 ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. కెరియర్ ప్రారంభంలో టీవీల్లో నటించింది. ఆ తర్వాత బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. తెలుగులోకి 'సీతారామం'తో పరిచయమైంది. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ హిట్ సాధించడంతో ఒక్కసారిగా ఈ బ్యూటీ పేరు మారుమోగింది. అయితే, అవకాశాలు మాత్రం ఎక్కువగా రాలేదు. టాలీవుడ్‌లో మృణాల్ ఠాకూర్ నాని సరసన హాయ్ నాన్న, విజయ్ దేవరకొండ సరసన ఫ్యామిలీ స్టర్ సినిమాల్లో నటించింది. ప్రభాస్ కల్కి 2898 ఏడీ చిత్రంలో చిన్న పాత్రలో మెరిసింది.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332